# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 2 ★ ఫిబ్రవరి 1978




రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# సంపాదక లేఖలు

## ఒకరికి అన్నం....మరొకరికి సున్నం

నెల్లూరుజిల్లా, కోటసమితిలో 1976 లో జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్ల సందర్భంలో సుమారు 26మంది టీచర్లు టి.ఎ.బిల్లులు వ్రాసి పంపుకున్నారు. సమితివారు అందులో 8 మందికే బిల్లులు ప్యాస్ చేసి, మిగిలినవారి బిల్లులు 'మాకు చేరలేద'ని బుకాయించే వారు. ఆ ప్యాస్‌చేసిన బిల్లులకైనా చెక్కులు యిచ్చారా అంటే.... అదీ లేదు సమితి అధికారులో, సిబ్బందో అయితే వారి టి. ఎ. బిల్లులు ఏ నెలకు ఆనెల పెండింగ్ లేకుండా క్లైమ్ చేసుకొంటారు. కాని టీచర్లవంతు వస్తే ... పాపం ఎవరికి చేతులాడవు!

జి. ఓ. యం. యస్. నెం. 12 తేదీ 5-1-78 ప్రకారం పెరిగిన డి. ఏ. సమితి సిబ్బంది బిల్ చేసుకొని ఎరియర్స్‌కూడా తీసుకొన్నారు. కాని టీచర్లకుమాత్రం జి. ఓ. రాలేదనో, గ్రాంటుకు వ్రాయాలనో సాకులు చెప్పటం జరుగుతున్నది.

చెక్కు డ్యూటీ అలవెన్స సమితి సిబ్బందిమాత్రం బస్ ఫేర్ + డ్యూటీ అలవెన్సు రు. 10 మొత్తం రు 13/- తీసుకొంటారు. కాని హెడ్మాష్టర్లకు రు 5/-లు మాత్రమే ఇస్తారు. సింగిల్ టీచర్లకు అదీ లేదు.

ఈ విచక్షణ ఎన్నాళ్ళు? ఈ అన్యాయాలు ఎన్నాళ్ళు!

— షేక్ సాజ్జాన్, ప్రధాన కార్యదర్శి,
యు.టి.యఫ్. కోటసమితిశాఖ.

## దూడను చీకమనీ, బఱ్ఱెను తన్నమనే ద్వంద్వ విధానం

నేను పి.యు.సి. ప్యాసయిన అన్‌ట్రయిన్డ్ టీచర్ని. 4 సంవత్సరాల సర్వీస్ దాటింది. మమ్మల్ని అన్‌క్వాలిఫైడ్, అన్‌ట్రయిండ్ వాళ్ళమని తీసివేసి మళ్ళీ మూడు సంవత్సరాల కాలమిచ్చి ఆ గడువులో ట్రయినింగ్ కావాలని ప్రభుత్వం ఆదేశించింది. కాని మా జిల్లాలోఉన్న 'టీచర్స్ ట్రయినింగ్ సంస్థ (టి.టి.ఐ.)లో మాకు అవకాశం లేదన్నారు. అక్కడ పర్సంటేజి సమస్య లేవనెత్తి సీట్లు లేవని నిరాకరించారు. ఓప్రక్క ట్రయినింగుకమ్మని, మరోపక్క అవకాశం లేదనే ద్వంద్వ విధానం సాగటం శోచనీయం. ఇది టీచర్ల జీవితాలతో ఆటలాడుకోవటంతప్ప మరొకటికాదు. కాన టీచర్ క్యాండిడేట్లకు పర్సంటేజి షరతుపెట్టకుండా, గడువులోపల మాకు ట్రయినింగ్ అవకాశాలిచ్చి భద్రత కల్పింపగోరుతున్నాము.

— జి. అంజనేయులు, లింగనవాయి,
మ॥ నగర్ జిల్లా.

## అదనపు అర్హతలు–అదనపుఇంక్రిమెంట్లు

ఉన్నతయోగ్యతలుగల సెకండరీగ్రేడ్, బి.యిడి. ఉపాధ్యాయులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఇటీవల ఒక ఉత్తరువు జారీచేసింది. అందులో గ్రేడ్ I భాషా పండితులకు అదనపు ఇంక్రిమెంట్లు పొందు అవకాశం కల్పించారు. కాని గ్రేడు II పండితులకుగాని, పి.యి.టి. మొదలగు ఇతర కేడర్ల వారికిగాని ఆదివర్తింపజేయలేదు. మరి యిదేం వివక్షతో ఇదెక్కడి మాతృభాషాభిమానమో అర్థంగాకుండా వుంది.

అంతేగాక గ్రేడ్ II తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ భాషలలో ఏయే విద్యార్హతలు ఉన్నతయోగ్యతలో ఆ జి. ఓ. లో వివరణలేదు. అదేవిధంగా ట్రైనింగ్ యోగ్యతలలో ఆ జి ఓ లో వివరణలేదు. అదేవిధంగా ట్రైనింగ్ యోగ్యతలలో హిందీ. శిక్షణపారంగత్ (ఆగ్రా) సీనియర్ హిందీపండిట్స్ ట్రయినింగ్ సంస్కృత శిక్షణశాస్త్రి మొదలగు బి యిడి లకు సమానమైన అనేకమైన పరీక్షల విషయం ఆ జి ఓ.లో లేదు.

కాన ఉన్నతార్హతల్ని అన్ని పరీక్షల్లో వివరిస్తూ, అవి పొందిన అన్ని కేడర్లవారికి అదనపుఇంక్రిమెంట్లు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

— కర్రి పట్టాభిరామిరెడ్డి, బిక్కవోలు, తూ॥గో॥జిల్లా

# పాఠకుల అభిప్రాయాలు

సంఘాన్ని, పత్రికను ఎంతో దీక్షతో నడుపుతున్న కార్యకర్తలకు, సంపాదకవర్గానికి నా అభివందనలు.

'బొమ్మకంటి', ఎండగండి.

మన పత్రిక ఉపాధ్యాయలోకానికి చేస్తున్న సేవ ప్రశంసనీయం ఇవే మా శుభాకాంక్షలు.

— ఎ. ఎస్. రాజస్వామి, బొండాడసెంటర్

మా సమితి ఉద్యమవార్తలు పత్రికలో ప్రకటించటంవలన అధికారుల వైఖరిలో మార్పువచ్చి సహకరించటం జరుగుతున్నది. దానికి మా అభివందనలు!

— డి. వెంకటరెడ్డి, కార్యదర్శి కొల్లాపురంసమితిశాఖ,

జనవరి ముఖచిత్రం అందరినీ ఆకర్షించింది. ఫిబ్రవరి నెలలో పే కమీషన్‌కు ఇచ్చిన నివేదిక, స్కేళ్ళు ప్రకటించండి.

— జి. రామమూర్తి, మొగళ్ళమూరు.

పత్రిక వినూత్న శీర్షికలతో మెదడుకు మేతవేస్తూ ఉపాధ్యాయులకు ఎంతో ఉపకరిస్తున్నది.

— యస్. వెంకయ్యపంతులు, పెద్దాపురం,

పత్రిక ప్రతినెలా చదువుతున్నాను. ఉపాధ్యాయవర్గాన్ని చైతన్యపరుస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతున్నది.

— సి హెచ్. శ్రీరామమూర్తి, సిర్పూర్.

మన పత్రిక నాల్గవ వసంతంలోకి ప్రవేశించినందుకు ఎంతో ఆనందంగావుంది. స్వార్థపరులనుఎండగట్టుతున్నందుకుసంతోషం, ప్రతినెలా మొదటివారంలో వచ్చేట్టు చూడండి.

— యం. వి. సూర్యనారాయణ, మలక్‌పల్లి.

జనవరి ముఖచిత్రం సమయోచితంగా వుంది ఉపాధ్యాయులకు ఉపయోగపడేరీతిలో తీర్చిదిద్దుతున్నందుకు సంపాదకవర్గానికి అభివందనలు.

— యు. వి. నరసింహం, విజయనగరం.

జనవరి ముఖచిత్రం విద్యారంగంయెడ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెల్లడిచేస్తున్నది నూతన కేలండరు చక్కగా ప్రచురించారు.

— జి. లక్ష్మణరావు, వల్లభరావుపాలెం.

IUV01A134


IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly „ 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 4 ఫిబ్రవరి 1978 సంచిక 2


# ఉజ్వల పోరాట పటిమ జూపిన రాష్ట్రవ్యాప్త ధర్నా

## సంపాదకీయం

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు మేరకు, రెండు వేల మందికి పైగా ఉపాధ్యాయులు, ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్‌ల కార్యాలయాల ముందు ధర్నాలో పాల్గొని నూతన చరిత్రనే సృష్టించారు. ఉజ్వల పోరాట సాంప్రదాయాల్ని చాటారు.

ప్రభుత్వం లోగడ యిచ్చిన హామీలు హామీలుగానే ఉండి పోయినయ్. 1969 నుండి లిబరలైజ్డ్ పెన్షన్, అందరికీ సెలక్షన్ గ్రేడ్ యీనాటికీ అమలు జరుపబడలేదు. లోగడగల 60 సం ల రిటైర్‌మెంట్ వయసు 55కు కుదింపబడింది. అక్టోబరు 1 తర్వాత రిటైరయినవారిని, విద్యాసంవత్సరం చివరివరకు కంటిన్యూచేసే పద్ధతి రద్దుచేయబడింది. షార్టెండ్ బి. యిడి కోర్సు ఉపసంహరింపబడింది. ఈ విధంగా ఉన్న సౌకర్యాలు కోల్పోవటమేగాక ఉపాధ్యాయ వర్గంమీద అదనపు భారాలు కూడా మోపబడినయ్. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి పెంపుదల, సిలబస్ భారం అందర్నీ కృంగదీస్తున్నయ్ ఇవి ఇలా వుండగా సాటి ప్రభుత్వోద్యోగులకున్న సరెండర్‌లీవు, మిగిలిన శలవు జీతం, మెడికల్ అలవెన్సులు మొదలగు సౌకర్యాలు ఉపాధ్యాయవర్గానికి లేవు. ఇంతేగాక మరొక శోచనీయ స్థితికూడా విద్యారంగంలో ఉంది.

ఎయిడెడ్ ఉపాధ్యాయులు విద్యారంగంలో సవతిబిడ్డలుగా చూడబడుతూ అతి హైన్యస్థితిలో ఉన్నారు. వారికి పనిచేసిన కాలానికి సక్రమంగా జీతాలుండవు. ఇచ్చే జీతమైనా పూర్తిగా ముట్టదు. వృత్తి భద్రతలేదు. కుటుంబ సంక్షేమ పథకం అన్వయింపబడలేదు. ఆఖరికి జి ఓ లు జారీచేయటంలోకూడా వీరి యెడ పక్షపాత వైఖరే.

అసలు జి. ఓ, లు పుట్టించుకోవటం ఒక ప్రబల ప్రయత్నమైతే ... వాటిని అమలు జరిపించుకోవటానికి అంతకు మించిన ప్రయత్నం చేయాల్సి వస్తున్నది. వచ్చిన అనేక జి. ఓ లు సజీవ సమాధి చేయబడుతున్నయ్. నిరంకుశ లంచగొండి అధికారుల చేతుల్లో ఉపాధ్యాయులు కడగండ్ల పాలవుతూ కడు హీనస్థితికి నెట్టబడుతున్నారు.

— ఈవిధంగా మొత్తం విద్యారంగమే ఒక విషవలయంలో చిక్కుకొని జాతి భవిష్యత్తు ప్రమాదకరంగా పరిణమించింది.

ఈ స్థితిలో విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయ సంక్షేమానికి, జాతి భవిష్యత్తుకు పోరాటం వినా మరో మార్గంలేదు దాని పర్యవసానమే ఫిబ్రవరి 13 న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నా.

ఈ ధర్నాలో వేలాది ఉపాధ్యాయులు పాల్గొని, తమ కోర్కెల్ని దిక్కులు పిక్కటిల్లేట్లు నినదించి పలుచోట్ల అధికార రోగ పూరిత బధిరాంధక శవాల కళ్ళు తెరిపించారు, చెవుల తుప్పు వదిలించారు. స్థానిక సమస్యల్ని శక్తివంతంగా కదిలి సాధించుకొన్నారు. ఉద్యమ చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించి, సమరశీల పోరాట సంస్థకు సరయిన వారసుల మనిపించుకొంటూ ప్రథమ దశ పోరాట కార్యక్రమం దిగ్విజయం చేశారు.

వారందరికీ మా ధన్యవాదాలు !

యు. టి. యఫ్. పోరాటాల్లోనే పుట్టింది. పోరాటాల్లోనే పెరిగింది ఇకముందు కూడా ఉపాధ్యాయుల పక్షాననిల్చి అవకాశవాదాలకు లోబడక సూత్రబద్ధమైన ఖరితో రాజీలేని పోరాటం జరుపుతుంది.

భవిష్యత్తులో కూడా యు. టి. యఫ్. ఇచ్చే కార్యక్రమం శక్తివంతంగా అందుకుని, చైతన్యంతో పాల్గొని, విద్యారంగానికి ఉద్దీప్తి, ఉపాధ్యాయులకు మేలు, ఉద్యమాలకు ఊపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

★

# కథలు గేయాలు

## ఓ మ ని షి !

—విద్వాన్ గుర్రాల లక్ష్మారెడ్డి, కల్వకుర్తి

‘ఓ దేవ దేవా ! నను కానరావా’ అంటూ
దినం-దినం ఆలయాల్లో
పూజలు-పునస్కారాలూ
అర్చనలూ-ఆరాధనలూ
చేస్తూ కూర్చున్నంత మాత్రాన
చేసిన పాపాలన్నీ పోతాయా ?
వాసిగ శుభాలన్నీ కలుగుతాయా ?
నిండుగ మండు వేసవిలో
మెండుగ కాయకష్టంచేసే
బీద బిక్కి జనాన్ని చూసి
చీదరించుకుంటున్న ఓ మనిషీ !
తోటి మానవుల్ని ఆదరించలేని
మేటి దేవు లెందర్ని కొల్చి లాభమేమి ?
దేవుడనేవా డెక్కడో లేడు !
సాటి మానవులందే ఉన్నాడు చూడు !!

## పి లు పు

—వట్టికొండ రామకోటయ్య, కొత్తగూడెం

యు. టి యఫ్. పిలుపు
హృదయ మందు నిలుపు !
చేయి చేయి కలుపు !
తప్పక నీకది గెలుపు !
అందరికీ విద్యని తెలుపు
ఆది దేశ ప్రగతికి మలుపు !

## దా రి

—చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ, భద్రాచలం

‘జీతాలు పెంచామని పేరు
పెరిగే ధరలాయె బజారు !’
—బరువెక్కిన గుండెతో
బడినుండి ఇంటికి వస్తుంటే
‘కుర్చీ దిగదొక్కడం తప్ప
చదువా ? పాడా ?’ అంటూ
కువ్యాఖ్యల మాటల యీటెలు !
ఇల్లే స్వర్గమనుకుంటే...
ఇంట్లో సరుకులు లేవని
ఇల్లాలి ఈసడింపులు !
ఒళ్ళు తెలియని జ్వరంతో
కళ్లు తెరవని పసివాడికి
మందుతేలేని చిత్రహింస !
పక్కింటి అమ్మాయి పరికిణీ లాంటిది
కావాలని ఎడపిల్ల మంకు !
ఫీజు కట్టందే బడికిపోనని
పెద్దవాడి సత్యాగ్రహం !
ఎదిగిన పిల్ల ఇంట్లో ఉందని
ఇరుగు పొరుగు దెప్పుళ్ళు !
వీధిలోకి రాగానే
విరుచుకు పడతారప్పులవాళ్ళు !
—ఎటు నీకు దారి మరి ?
సంఘటిత శక్తే నీ రహదారి !

★

## శ్రద్ధాంజలి



ప్రముఖ విద్యావేత్త, అఖిల బెంగాల్ సెకండరీ ఉపాధ్యాయఉద్యమ నాయకులు, పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వంలో విద్యామంత్రిగా చేసిన ఏకైకఉద్యమ నాయకులు, పశ్చిమబెంగాల్ సెకండరీ విద్యాబోర్డు అధ్యక్షులు, రాజమండ్రి ఖమ్మం యు. టి. యఫ్. విద్యా మహాసభలు ప్రారంభించిన మన ఆప్తులగు శ్రీ సత్యప్రియరాయ్ యీనెల 12వ తేదీ మరణించినందుకు మా గాఢసంతాప సానుభూతుల్ని తెలియజేస్తున్నాము.

—యు. టియఫ్ -




## ప॥ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శం.

ప. బెంగాలు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులు తదితరులకు సం॥రంకు ఒక నెల జీతం బోనసుగా ఇచ్చింది.

అలాగే పని లేని కాలంలో వ్యవసాయ కూలీలు, పేదరైతులకు "పనికోసం ఆహారం" అన్న పధకం క్రింద అక్టోబరు నుంచి డిశంబరు వరకు, ప్రతివారికి రోజుకు రెండు కిలోల గోధుమలు, ఒక రూపాయి రొఖ్ఖం యిచ్చి పనులు కల్పించి, కష్ట కాలంలో ఆదుకొంది.

### అంగట్లో అన్నీ ఉన్నా...

మనరాష్ట్రంలో మొత్తం ఎనిమిది మెడికల్ కాలేజీలలోను ఏటేటా షుమారు 1200 మంది విద్యార్థులను ప్రవేశం లభిస్తున్నది కొద్దితేడాతో అంత మంది డాక్టర్లు ప్రతి ఏటా ఉత్పత్తి అవుతున్నారు అయితే వీరందరికి ప్రభుత్వం ఉద్యోపకాశాలు కల్పించనందున నిరోద్యోగ డాక్టర్లు మూడు వేలను పైగా పోగుపడ్డారు. ఓ వైపున వైద్య సదుపాయిలు లేక కోట్లాది ప్రజల దుర్భర అనారోగ్యస్థితి! మరోవైపు నేమో ఆధునిక డాక్టర్ల నిరుద్యోగం!

### ఆకాశాని కెక్కినధరలు

నిత్య జీవితావసర వస్తువుల ధరలు 1969లో 100 పాయింట్లుంటే 1977లో ఇలానిచ్చ నెక్కాయి. జనవరి 307, ఫిబ్రవరి 310, మార్చి 312, ఏప్రియల్ 313 మే 318, జూన్ 320, జులై 325, ఆగష్టు 327, మరి ప్పుడెన్ని పాయింట్లు పైకెక్కాయో!

## తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గాల ఓటర్లు - ఒక పరిశీలన

మ. నగర్ జిల్లాలో షాద్‌నగర్ తాలూకా కేంద్రం. ఉన్నత పాఠశాలలతోపాటు, జూనియర్ కళాశాల కూడా ఉంది. కాని 78 జులైలో జరుగబోయే తెలంగాణా పట్టభద్రుల ఓటర్ల లిష్టులో ఒక్క ఓటర్ పేరుకూడా లేకపోవటం విచిత్రం. అలాగే కొడంగల్ తాలూకాలో 3, కొల్లాపూర్ తాలూకాలో 10, మఖ్తల్ తాలూకాలో 8, వనపర్తి తాలూకాలో 8 పేర్లు మాత్రం లిష్టులో ఉన్నాయి.

ఇక మెదక్ జిల్లాలో వివిధ తాలూకాలలో ఆందోల్ 2, గద్వేల్ 2, నర్సాపూర్ 6, నారాయణ్‌ఖేడ్ 1, సంగారెడ్డి 2, జహీరాబాద్ 2.

అసలు ఆ ప్రదేశాల్లో పట్ట భద్రులు లేరా?

ఉన్నా ఎన్నికల్ని ఏమైనా బహిష్కరించారా?

మినీ కథ

# పులి భజన

'రత్నం'

పులి ముసలిదయింది

అందుకని కొత్త ఎత్తులు ఎత్తింది

'సోషలిజం ... సోషలిజం !' — రుద్రాక్షమాల తిప్పుతూ జపం చేయసాగింది

ఆశగా చూశాడు దానివంక బాటసారి

'భూ సంస్కరణలు ... భూ సంస్కరణలు !' — విభూతి రేఖలు తీర్చి తిరు మంత్రం మొదపెట్టింది

అనుమానిస్తూనే బురదలోకి దిగేడు బాటసారి

'గరీబీహఠావో...గరీబీహఠావో ! — పట్టెపర్ధనాలు ధరించి భజన ప్రారంభించింది.

నిలువునా ఊరుకుపోతూనే దగ్గరకు జరిగేడు బాటసారి

చేయి దొరకబుచ్చుకొని చెరుకుదంటులా నమలసాగింది పులి.

గిలగిలా తన్నుకొంటున్నాడు బాటసారి ... దాని నోటికి చిక్కి.

ఇదంతా చూస్తున్న పొటేలు 'చూశావా...దుర్మార్గం... కుమ్మేద్దాం రా !' అన్నది ఆ దగ్గరే బురదలో పొర్లాడుతున్న దున్నపోతుతో.

'ఎక్కడా.. ఇంకా ప్రాణం ఉంటేనూ...దానికి పళ్ళా పాడా నమలటానికి?అది అసలు ప్రమాదకారి కానేకాదు. అదిగో పొదలో గుంటనక్క ... దాన్ని తరుముదాం రా !' అన్నది దున్నపోతు

'రక్షించండి...రక్షించండి !' చావు కేకలు పెడుతున్నాడు బాటసారి...క్రమంగా పులి నోట్లోకి పోతూ.

'పిన్పించిందా ?' అన్నది పొటేలు ... కుమ్మటానికి సిద్ధమౌతూ.

'ఆ తోక చివర చూడు...ఎంత చక్కని రుద్రాక్షమాల !

ఆ పంజా సందునజూడు...ఎంత మంచి భజన చిటితలు !

ఆ గొంతు చూడు...ఎంత మధుర మోహనగానం !

— అంటూ పొగిడి 'ఆ పులి అహింస పులి ! ఆ వెధవ గుంటనక్క మహా ప్రమాదం !' అంటూ దానివైపు కాలుదువ్వ సాగింది దున్నపోతు.

పొటేలు ఇక సహించలేక కుందేలునీ...దుప్పినీ...ఉడతనీ ...తోడుగా వచ్చిన వాటన్నిటినీ కలుపుకొని పులిమీద కలబడింది.

బయటికి ఈడ్చుకుతెస్తున్న బాటసారి గొంతుమీది గాయాలు చూసికూడా దున్నపోతు భజన ఆగనేలేదు.

'ఓహో పులీ !

ఆహా పులీ !'

అహింసా పులీ !

---

ఈ నిర్లిప్తతకు జవాబు అక్కడ పట్టభద్రుల నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించే శాసనమండలి సభ్యుడు ముఖ్యంగా జవాబు చెప్పుకోవాలి.

# గుసగుసలు

## సి డి. మొత్తాల విడుదలలో అధికారులు ప్రదర్శిస్తున్న అనుచిత వైఖరి

ఉప్పెన, తుఫాను బాధితులైన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సి, డి మొత్తాలను వాపసు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయి. కాని అధికారుల అలక్ష్యం, అనుచిత వైఖరి, అక్రమ విధానాలవలన సకాలంలో ఫలితం అందక ఉపాధ్యాయులు ఎంతో ఆందోళనకు లోనౌతున్నారు.

సి డి. రీ పేమెంట్‌లో ప్రభుత్వోద్యోగులకున్న సౌకర్యం ఉపాధ్యాయులకు, స్థానిక సంస్థల ఉద్యోగులకు లేకపోవటంవలన హైదరాబాద్ వెళ్ళి పడిగాపులు కాయవలసి వస్తున్నది. అధికారుల అక్రమ విధానాలవల్ల నెలలకు నెలలు జాప్యం జరుగుతున్నది.

వచ్చిన క్లయిమ్స్ ఆర్డర్ ఆఫ్ సీనియారిటీ ప్రకారం విడుదల కావటంలేదు. దానికొక క్రమపద్ధతిలేదు. ఏదో ఒక సాకుచెప్పి క్లయిమ్స్ ఆపటం జరుగుతున్నది. పర్సనల్‌గా తీసుకువచ్చినవార్కి న్యూ సి. డి ఇస్తున్నారు. రిజిష్టర్ పోష్టుద్వారా క్లయిమ్స్ పంపిన వారికి ఏదో ఒక సాకుతో ఆపివేస్తున్నారు. కాన ప్రతి క్లయిమ్‌దారు హైదరాబాద్ పరుగెత్తుకు పోవాల్సి వస్తున్నది. అక్కడికి వెళ్ళి అధికారులవద్ద పలుకుబడి ఉపయోగించినవార్కి సి. డి అందుతున్నది. లేనివారికి లేదు.

తుఫాను బాధితులకు సాధ్యమైనంత త్వరగా సాయం అందచేయాలని, రూల్సు అందుకు అడ్డం రాకుండా చూడాలని ప్రభుత్వ పెద్దలు సూచిస్తుంటే, 'దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడ'ని కుంటి సాకుల్తో జాప్యంచేయటం దారుణం.

దీనికి గుంటూరు జిల్లాయే ఉదాహరణ.

బాగా తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో గుంటూరుజిల్లా ఒకటి. పరిషత్ సిబ్బంది అంతా జనవరి మొదటివారంవరకు తుఫాన్ రిలీఫ్ కార్యక్రమాల్లో మునిగి విడివిడిగా టీచర్స్ అకౌంట్ స్టేట్‌మెంట్స్ తయారుచేయలేక, సి. డి. క్లయిమ్స్ మాత్రం పంపగలిగేరు. ఆ ప్రపోజల్స్ డైరెక్టర్ ఆఫ్ లోకల్ ఫండ్ ఆడిట్‌గార్కి జనవరి మొదటివారంలో చేరేయి. అకౌంట్ ఆఫీసర్‌గారు ఇదిగో... అదిగో అంటూ సంఘ ప్రతినిధులకు, టీచర్ యం. యల్. సి.లకు చెప్పి నెలరోజులు గడిచింతర్వాత 6-2-78న తొంటచెయ్యి చూపటం జరిగింది.

ఉపాధ్యాయుల డబ్బు ఉపాధ్యాయుల కివ్వటానికి ప్రధాన బాధ్యత మేనేజిమెంటుదైయుండగా, స్టేట్‌మెంట్స్ లేనిదే సి. డి విడుదలచేయమని అనటం అదేం భావ్యం ?

స్టేట్‌మెంట్స్ మేనేజిమెంట్ పంపలేకపోతే ఉపాధ్యాయులకా శిక్ష ?

సి డి. మొదటి వాయిదా స్టేట్‌మెంట్స్ లేకుండా విడుదల చేయలేదా ?

అప్పుడు లేని రూల్సు ఇప్పుడు అడ్డం వచ్చాయా ?

తుఫాను బాధితుల్ని ఆదుకోవటమంటే యిదేనా ?

—ఇప్పటికైనా కుంటిసాకులు మాని సి. డి. మొత్తాలు వెంటనే విడుదల చేస్తారని ఆశిస్తున్నాం.

## స్వా హా స మి తి

అది నెల్లూరు జిల్లా, కోట సమితి. 1976లో అప్పటి బి.డి ఓ ప్రతి ఉపాధ్యాయుడు తమ పేర్లతో పోష్టాఫీసుల్లో ఆర్.డి (రికరింగ్ డిపాజిట్) ఓపెన్ చేసి ఆ పుస్తకాలు చూపనిదే జీతాలు ఇవ్వనని చెప్పగా ప్రతి టీచర్ ఆర్.డి. ఓపెన్ చేశారు. ఆ తర్వాత ఆ బి డి.ఓ మారిపోయారు.

1977 మే నెలలో ఒకటవ వాయిదా సి డి. చెల్లించేటప్పుడు ఆనాటి ఇన్‌ఛార్జి బి డి ఓ (శ్రీ యన్ వి. సుబ్బారావు) ఆర్. డి. ఓపెన్ చేసేందుకుగాను ప్రతి టీచర్ రు. 5/- చొప్పున ఇచ్చి పొమ్మన్నారు. ఇదివరకు చెల్లిస్తున్నామని చెప్పినా వినక బలవంతంగా మళ్ళీ రు 5/-లు గోళ్ళూడగొట్టి అందరినుండి వసూలు చేశారు. ఇప్పటికి పదిమాసాలు కావస్తున్నా ఆ డబ్బు పోష్టాఫీసుకు జమకట్టబడలేదు. ఆ తర్వాత వచ్చిన బి.డి ఓను అడిగినా అదిగో ఇదిగో అనటం తప్ప వెనుకటి తంతే జరిగిపోయింది.

తీరా విచారిస్తే ఆ సొమ్ము రు. 1500/-లు గుటకాయ స్వాహా అయిందట !

ఎంత మోసం ? ఒక విచారణ కమిటీవేసి, దాన్ని కక్కించి ఎవరిది వారి కిప్పిస్తారని ఆశిస్తున్నాము.

★

## హిందూ హైస్కూళ్ళటీచర్ల ఆమరణ నిరాహార దీక్ష.



శ్రీ యుతులు గుత్తికొండ వెంకటరత్నం,పి సత్యనారాయణమూర్తి, పి.యస్.ఆర్ కె.శాస్త్రి, యు వెంకటేశ్వరరావు,జి యస్.ఆర్ శర్మ

# పే రివిజన్ కమీషనరుకు ఫేప్టో పక్షాన యిచ్చిన నివేదిక

(యు. టి. యఫ్. పక్షాన ఫేప్టో సమావేశమునందు ప్రవేశ పెట్టిన నివేదిక కార్యకర్తలకు అందజేశాము. సు దీర్ఘచర్చల అనంతరము ఈ క్రింది ప్రిన్స్‌పుల్స్ మాత్రము ఫేప్టోపక్షాన పే కమీషనరుకు అందజేయుట జరిగింది.

అలాగే స్కేళ్ళ భాగము ఉపాధ్యాయులందరకు అందజేసి వారి అభిప్రాయములు తెలుసుకుని తరువాత పే కమీష నరుకు యివ్వాలని నిర్ణయం జరిగింది. అందుచే ఆ స్కేళ్ళు క్రింద యివ్వబడినవి. పరిశీలించి మీ సూచనలు అందజేయండి. స్కేళ్లు 1-9-77 నుండి అమలుజరపాలని ఫేప్టో అభిప్రాయం.

మరియు పేకమీషనరు ప్రకటన ప్రకారము, కరువుభత్య విలీనీకరణ, అనామలీస్, పెన్షనర్ల సౌకర్యముల గురించి కూడా పే మీషనరుకు నివేదికలు యివ్వవలసి వున్నది అందుచేత వాటి పైన కూడా మీ సూచనలు సంఘానికి అందించండి సం)

1. యునెస్కో మొ॥వారు నుడివినట్లు ఉపాధ్యాయ వృత్తిని టెక్నికల్ ప్రొఫెషన్‌గా గుర్తించి, అందుకనుగుణమైన వేతనాలు నిర్ణయించి, సామర్థ్యం నైపుణ్యంగల వారిని యీ వృత్తిలోనికి ఆకర్షించాలి ఇతర ఉద్యోగుల స్కేళ్ళ కంటే ఉపాధ్యాయుల స్కేళ్ళు ఎక్కువగా ఉండాలి.

2 అందరు ఉపాధ్యాయులకు, సమాన విద్యార్హతలకు సమాన పనికి, వేతనాలు, సర్వీసు కండిషనులు వుండాలి.

3. భవిష్యత్‌జాతిని తయారుచేయు ఉపాధ్యాయుల వేతనాలలో చాలా వ్యత్యాసాలు పెరిగాయి కళాశాల అధ్యాపకుల వేత నాలకుపాఠశాల అధ్యాపకుల వేతనాలకువిపరీత వ్యత్యా సాలు పెరిగి, నిరుత్సాహంగా వున్నారు ప్రయిమరి, సెకండరి, యూనివర్సిటీ ఉపాధ్యాయుల వేతనాలలోని వ్యత్యాసాలు తగ్గించాలి.

4 అప్పర్‌ప్రయిమరి పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్కేలు కళాశాల లెక్చరరు లేక రీడరు స్కేలుతో సమానంగా వుండాలి. పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్కేలు ప్రొఫె సరు వేతనంతో సమానంగా వుండాలి.

5 అన్ని కేడరు ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడ్స్‌వుండాలి. పది సం॥రాల సర్వీసు గల్గిన ప్రతి ఉపాధ్యాయునికి సెల క్షన్‌గ్రేడ్ ఎట్టి షరతులు లేకుండా యివ్వాలి.

6. అర్హతగల్గిన ఉపాధ్యాయులకు విద్యాశాఖలోని అడ్మినిస్ట్రేటివ్ పోష్టులలోనికి కనీసం 25 శాతం ప్రమోషనుకు అవకాశం కల్గించాలి.

7. ఉపాధ్యాయుల అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్సు యివ్వాలి. అవి ఆ విద్యార్హతలు సంపాదించుటకు పట్టు కాలపరిమితినిబట్టి నిర్ణయించాలి.

8. ప్రతి స్కేలు మినిమంకు మాగ్జిమం రెట్టింపు వుండాలి.

9. ఎట్టి పరిస్థితులలోను స్పాన్ (స్కేలు మాగ్జిమంకు చేరు కాల పరిమితి) 12 సం॥ లకు మించి వుండరాదు

10. నూతన వేతనములు నిర్ణయించునప్పుడు వెయిటేజి పాయింటు - టు - పాయింటు (పాతస్కేలులో ఎన్ని యింక్రిమెంట్లు పొందిన నూతన స్కేలులో అన్ని యింక్రి మెంట్లు యిచ్చుట) సూత్రం ఆధారంగా నిర్ణయించబడాలి.

11. అన్ని కేడరు ఉపాధ్యాయులకు స్కేళ్లు నిర్ణయించబడాలి.

12. అన్ని పార్టుటైం పోష్టులు ఫుల్‌టైం పోష్టులుగా మార్పు చేయాలి.

13. ఇంక్రిమెంట్లు ప్రతి స్కేలులోను రెండు స్టేజిలలో వుండాలి. మొదటి స్టేజికి రెండవస్టేజి 1½ రెట్లు వుండాలి.

14. ఒక కేడరు సెలక్షన్ గ్రేడు స్కేలు దానిపై కేడరు స్కేలు అయి వుండాలి.

15. అవసర ప్రాతిపదిగపై (need besed minimum wage) వేతనం నిర్ణయించబడాలి.

16. కేంద్ర ప్రభుత్వం నియమించిన వేతన సంఘాలు ఉపాధ్యాయులకు సూచించిన స్కేలుస్ ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అమలుజరుపాలి.

17. 31-8-77 నాటికిగల కరువుభత్యమంతా పేలోకలిపి, 1-9-77 నాటినుండిగల పెర్సెంట్ ఎ. డి. ఎ కంటెన్యూ చేయాలి

18. ఇంటి అద్దె, సి. సి. ఎ; ఇతర అలవెన్సులు, పెన్షను లెక్కింపులోను, కరువుభత్యం కలపాలి.

19. ముందుగా ప్రస్తుత స్కేళ్ళలోని అనామలీస్ సరిజేసి ఆ పైన నూతన వేతనములు నిర్ణయించాలి.

# చర్చలకు సలహాలకు ప్రవేశపెట్టబడిన పే స్ట్రక్చర్

| నెం. | జి.ఓ. 1146 స్కేలు నెం. | పోస్టు పాత స్కేలు | ప్రస్తుత స్కేలు | ప్రపోజలు స్కేలు |
|---|---|---|---|---|
| I | 1) | లోయరు గ్రేడు 65-3-95-4-115 | 175-8-255-9-300 | 450-35-660-40-800 |
| | 36) | మేస్త్రీ, అటెండరు, కూలి. 65-1-69-2-95 | | |
| | 2) | హయ్యరు గ్రేడు 75-3-96-5-136 | 180-9-270-10-350 | |
| | 19) | మ్యూజిక్ టీచర్ 62-2-95 | | |
| II | 3) | యం టి ఐ; మ్యూజిక్ టీచర్, గ్రేడు II స్వియింగ్ మరియు నీడిల్ వర్క్ ఇన్స్ట్రక్టర్ 80-4-120-6-150 | 240-10-420 | 600-40-840-60-1200 |
| | 4) | గ్రేడు III పండిట్స్ అన్నిభాషలు; క్రాఫ్టు ఇన్స్ట్రక్టర్స్, ఫీల్డు, ఆర్ట్స్, ఫీల్డుమేన్ మరియు ఆ స్కేలు, వచ్చు ఇతర కేడరులకు 96-6-144-8-184 | 250-10-430 | |
| | 5) | సెకండరీ గ్రేడు 96-6-144-3-200 | ,, | |
| | 7) | పండిట్స్ అన్ క్వాలిఫైడ్, 80-4-120-6-150 | 240-10-420 | |
| | 8) | స్పెషలిస్టు టీచర్సు, M.T.I.S., P.T.I.S., P.V.I.S. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్స్ టైలరింగ్, వీవింగు మ్యూజిక్, ఆర్ట్, డ్రాయింగ్ స్వీయింగ్ మాస్టర్లు ఆ స్కేలు పొందు ఇతరులు 96-6-144-8-200 | 250-10-430 | |
| | 21) | సీనియరు మెకానిక్ 70-2-100 | 240-10-420 | |
| | 21) | నర్సరీ ట్రయిండ్ టీచర్ 80-4-100-5-150 | 250-10-430 | |
| | 22) | కార్పెంటరీ ఇన్స్ట్రక్టర్స్ 80-2-90-3-120 | | |
| | 30) | ఫిట్టర్ ఇనిస్ట్రక్టర్, 31) టర్నర్ ఇన్స్ట్రక్టర్, 32) మౌల్డర్ ఇన్స్ట్రక్టర్, 33) బ్లాక్స్మిత్ ఇన్స్ట్రక్టర్, 34) సీనియర్ మెషినిష్టు, 80-4-100-5-150. | 250-10-430 | |
| | 35) | ఫీల్డు మేన్, 80-4-100-5-150. | ,, | |
| III. | 7) | సెకండరీ గ్రేడు, సెలక్షన్ గ్రేడు దానికి సమానమైన గ్రేడ్సు ప్రయిమరి స్కూలు హెడ్మాస్టరు | 290-11-400-15-520 | 700-50-1050-70-1400 |
| | 7) | ఎ) గ్రేడు II పండిట్స్ 130-8-210-240 - | | |
| | 7) | బి) అన్ ట్రయిండ్ పండిట్స్, 130-8-210-230 | | |
| | 9) | హార్మోనిస్టు, టబ్లిస్ట్, కెమేరామెన్, ఆర్టిస్టులు, 130-8-210-10-260 | | |
| | 10) | జూనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు 130-8-210-10-260 | | |
| | 11) | కమ్మర్షియల్ ఇన్స్ట్రక్టర్స్, శాస్త్ర వేద పండిత, క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్స్, సెకండరీ స్కూల్సు, M. T. I. S. క్రాఫ్టు ఇన్స్ట్రక్టర్స్ వుడ్ వర్క్సు, ఆదే స్కేల్సుమీద గల ఇతరులు 130-8-210-10-250. | | |
| | 12) | నీడిల్ వర్క్ అసిస్టెంటు, 130-8-210-260 | | |
| | 13) | M. T. I. S, P. T. I. S. యోగాసన్ ఆర్టు, మరియు క్రాఫ్టు ఇన్స్ట్రక్టర్స్, డ్రాయింగు స్వీయింగు మాస్టర్లు 130-8-210- 0-260 | | |

| | | |
|---|---|---|
| 22) కమ్మర్షియల్ ఇన్‌స్ట్రక్టర్స్, 110-4-130-5-150-7½-220<br>23) మ్యూజిక్ ఇన్‌స్ట్రక్టర్స్, 125-5-160-7½-220<br>25) హోంసైన్సు ఇన్‌స్ట్రక్టర్స్, -do-<br>N. D. S. మరియు N. F. C. టీచర్స్ | 290-11-400-15-520 | 700-50-1050-70-1400 |
| IV. ప్రయిమరి స్కూలు హెడ్మాస్టరు సెలక్షన్ గ్రేడు (న్యూ స్కేలు)<br>14) ట్రయిండు గ్రాడ్యుయేటు టీచర్స్ గ్రేడ్ II డిప్యూటీ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ స్కూల్సు, విద్యా విస్తరణాధికారి, పండిట్సు గ్రేడు I ఆ స్కేలు తీసుకొను ఇతరులు.<br>15) ఫిజికల్ డైరెక్టర్స్, ఆ స్కేలు తీసుకొను ఇతరులు 150-10-300<br>24) మ్యూజిక్ ఇన్‌స్ట్రక్టర్స్, 150-7½-210-10-250<br>26) సెక్రటేరియట్ అసిస్టెంటు -do-<br>లైబ్రేరియన్స్, డిగ్రీ హోల్డర్స్ | 320-14-460-580 | 800-60-1280<br>90-1610 |
| V. 16) సెలక్షన్‌గ్రేడు ట్రయిండు గ్రాడ్యుయేట్సు H.M.U·P. స్కూల్సు (న్యూ స్కేలు) | 4?0-20-650-25-800 | 900-60-1160-90-1800 |
| VI. 17) పోస్టు గ్రాడ్యుయేట్సు, ట్రయిండు టీచర్స్ ఆ స్కేలులో గల ఇతరులు 200-410<br>అప్పర్ ప్రయిమరీ స్కూలు హెడ్మాస్టర్ల సెలక్షన్‌గ్రేడు<br>16) నాన్ గజిటెడ్ హెడ్మాష్టర్లు హైస్కూల్సు, 220-480<br>జూనియర్ లెక్చరర్స్, 200-500<br>క్వాలిఫైడ్ కేటెడ్ ఇంజనీరింగ్, మరియు అగ్రికల్చర్ ఇన్‌స్ట్రక్టర్స్ | 480-20-650-25-800 | 1000-60-1480<br>-120-2080 |
| VII సెలక్షన్‌గ్రేడు నాన్ గజిటెడ్ హెడ్మాస్టర్సు<br>18) గజిటెడ్ హెడ్మాష్టర్స్ హైస్కూల్సు, హయ్యరు సెకండరీస్కూల్సు ,గజిటెడ్ ఇన్‌స్పెక్టర్స్ అఫ్ స్కూల్సు, హెడ్మాష్టర్సు హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్‌స్కూల్సు అన్ని మేనేజిమెంట్లు, 375-25-600-30-750<br>జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్సు | 600-30-960-35-1100 | 1200-90-1740<br>-135-2415 |

## లేదు

'యక్స్' అనకాపల్లి

ధైర్యం లేని బ్రతుకుకంటె
దీనావస్థే లేదు
అణగి మణగి యుండుకంటె
అనంత విషాదమే లేదు.

## మనిషి

—ఐ. యన్. సత్యనారాయణ

మని + షి = మనిషి అయితే
ఆ మనిషి మనకు వద్దు
మనసున్న మనిషి అయితే
అతనితోనే మనకు ఖుద్దు !

# రెండువేల మందికి పైగా పాల్గొని జయప్రదం చేసిన అపూర్వమైన యు. టి. యఫ్. రాష్ట్రవ్యాప్త ధర్నా

ఉపాధ్యాయులు లోగడగల అనేక సౌకర్యాలు కోల్పోవటం, విద్యాభివృద్ధికి భంగకరంగా అదనపు బాధ్యతలు మీదపడటం, ప్రభుత్వ హామీలు అమలు జరగకపోవటం మొదలగు సమస్యలపై యు. టి. ఎఫ్ తలపెట్టిన దశలవారీ రాష్ట్రవ్యాప్త ఆందోళనా కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 13న వివిధ జిల్లాల్లో కలెక్టర్ ఆఫీసుల ఎదుట ధర్నా జయప్రదం చేయబడింది, ఆ ఆందోళనలో రెండువేలకు పైగా టీచర్లు పాల్గొన్నారు ప్రతిచోటా మహోత్సాహంతో ఊరేగింపులు జరిపారు ఆయా జిల్లాల ఆఫీసుల్లో అధికారులకు మెమోరాండాలిచ్చి, చర్చలు జరిపి పలుచోట్ల స్థానిక సమస్యల్ని పరిష్కరింపజేశారు. మొత్తంపై ధర్నా దుందుభి రాష్ట్రం నలుమూలలా మారుమ్రోగింది, పీడితోపాధ్యాయుల ఆశాజ్యోతిగా యు టి. యఫ్ మరింత ముందుకువెళ్ళింది.

### అపూర్వ సంచలనం సృష్టించిన గుంటూరు ధర్నా

యన్ జి ఓ ఆఫీసునుండి 500 మందిలో, దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ఊరేగింపు బయలుదేరి జడ్ పి.డి యి.ఓ ఆఫీసుల్ని దద్దరిల్ల జేసింది ధర్నా నోటీసు ఇచ్చిన తర్వాత జడ్ పి ఆఫీసులో పలుసమస్యలు పరిష్కరింపబడ్డాయి. కలెక్టర్ సంఘ ప్రతినిధుల్ని. శాసనమండలి సభ్యుడు, శ్రీ యం జె. మాణిక్యారావు గార్ని ఆహ్వానించి చర్చలు జరిపారు. డి యి. ఓ స్వయంగా ధర్నా శిబిరానికి వచ్చి సమస్యా పరిష్కారానికి సంసిద్ధత తెల్పారు 600 మంది పాల్గొన్న యీ ధర్నాజిల్లా ఉద్యమ చరిత్రలో అపూర్వ సంచలనం కల్గించింది.

### పోరాట పటిమ చూపిన ఖమ్మం ధర్నా

200 మందితో ఊరేగింపు జరిపి, కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చారు. జిల్లాలో 12 సమితులనుండి వచ్చిన 250 మంది ధర్నాలో పాల్గొన్నారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు తమ సంఘీభావాన్ని తెల్పుతూ సందేశాలిచ్చారు.

### ఉద్యమశక్తి ప్రదర్శించిన తూ, గో. ధర్నా

కాకినాడలో 150 మందితో ఊరేగింపు జరిపి జడ్ పి అధికారులకు. కలెక్టర్‌కు విజ్ఞప్తులు సమర్పించారు శాసనసభకు పోటీచేస్తున్న వివిధ అభ్యర్థులు ప్రజాసంఘాల నాయకుల శిబిరానికి వచ్చి సందేశాలిచ్చారు.

### నూతన చైతన్యాన్ని చాటిన ప గో. ధర్నా

ఏలూరులో 150 మందితో ఊరేగింపు జరిపి అధికారులకు మెమోరాండా లిచ్చారు వివిధ ఉద్యోగసంఘాల నాయకులు సందేశాలిచ్చారు. సాయంత్రం జడ్. పి. అధికారుల్తో సమస్యలపై చర్చలు జరిగాయి. ధర్నా జయప్రదంగా జరిగింది.

### అపూర్వోత్సాహంతో సాగిన చిత్తూరు ధర్నా

యన్. జి. ఓ. హోమ్ నుండి 120 మంది కోర్కెల నినాదాలతో ఊరేగింపు జరిపారు. శాసనమండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు, ప్రజాసంఘాల నాయకులు, పుర ప్రముఖులు శిబిరంలో సందేశాలిచ్చారు. కలెక్టర్, జడ్ పి కార్యదర్శి, చిత్తూరు సమితి స్పెషల్ ఆఫీసర్ గార్లకు విజ్ఞప్తి పత్రాలిచ్చి సమస్యల్ని చర్చించారు. యన్ జి. ఓ; హోమ్‌లో బహిరంగ సభ జరిగింది.

### నినాదాలతో ముంచిన విశాఖ ధర్నా

వందమందితో ఊరేగింపు చేసి అధికారులకు మెమోరాండాలిచ్చారు. సోదర ప్రజా సంఘాల ప్రతినిధులు శిబిరంలో సందేశాలిచ్చారు. ఒక ప్రతినిధివర్గం కలెక్టర్, జడ్.పి. సెక్రటరి, డి.యి.ఓ. గార్లను కలిసి సమస్యల్ని చర్చించి తగు హామీలు పొందేరు.

### ఉత్తేజకరంగా సాగిన కృష్ణాజిల్లా ధర్నా

విజయవాడలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ముందుగా ప్రతినిధి వర్గం కలెక్టర్ గార్ని కలిసి మెమోరాండాలిచ్చి చర్చించింది. సాయంత్రం జిల్లా అంతటి నుండి వచ్చిన 100 మంది ఊరేగింపుగా వెళ్ళి ఆమరణ నిరాహారదీక్ష సాగిస్తున్న హిందూ హైస్కూల్ టీచర్లకు తమ సంఘీభావాన్ని తెల్పారు.

### రెండువందల మందితో ప్రకాశం జిల్లా ధర్నా

ఒంగోలులో 200 మందితో ధర్నా జరిపి. అధికారులకు విజ్ఞప్తు లందించి, చర్చలు జరిపారు. వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు సందేశాలిచ్చారు ధర్నా శిబిరంలో నినాదాలు మారుమ్రోగాయి

### జయప్రదమైన నెల్లూరు ధర్నా

వందమందితో ధర్నా జయప్రదం చేయబడింది. వివిధ ప్రజా సంఘాల బాధ్యులు సందేశాలిచ్చారు. అధికారులకు మెమోరాండా లిచ్చి తగు హామీలు పొందేరు.

### రాజధానిలో సమైక్యంగా సాగిన ధర్నా

హైదరాబాద్‌లో యు టి యఫ్ డైరెక్ట్ పేమెంట్ స్కూలు టీచర్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యాన రెండువందల మందితో ధర్నా దిగ్విజయంగా సాగింది వివిధ ఉద్యోగ. ప్రజా సంఘాల నాయకులు సందేశాలిచ్చారు. జిల్లా కలెక్టర్ చర్చలకు 17.2.78 తేది నిర్ణయించారు. డి.యి.ఓ. గారినికలిసి సమస్యల్ని చర్చించారు

### ఉత్సాహం కల్గించిన మ. నగర్ ధర్నా

క్లాక్‌టవర్ నుండి 100 మందితో ఊరేగింపు జరిగింది. అధికారులకు మెమోరాండాలిచ్చి చర్చించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు సందేశాలిచ్చారు. సాయంత్రం అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. చర్చలకు 3-3-78 తేదీ నిర్ణయించారు. ధర్నా ఉత్సాహకరంగా జరిగింది.

### ఉన్నత స్థాయిలో వరంగల్ ధర్నా

చరిత్రాత్మకమైన హన్మకొండ వేయిస్తంభాల గుడి నుండి 100 మందితో ఊరేగింపు జరిపి, కలెక్టరుకు మెమోరాండం ఇచ్చారు. వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యావేత్తలు ధర్నా శిబిరంలో సందేశాలిచ్చారు. ఈవిధంగా నల్గొండలో కూడా ఉత్తేజకర నినాదాలతో ధర్నా జయప్రదంగా జరిగింది.

# ప్రశ్నోత్తరాలు

## శ్రీ ఎ. వీరరాఘవులు, మల్లవల్లి, కృష్ణాజిల్లా.

ప్రశ్న : నేను, నూజివీడు పంచాయితీ సమితి, మల్లవల్లి పి. యస్. అప్పరు ప్రైమరీ స్కూలు సెకండరీ గ్రేడు హెడ్మాష్టరును, నన్ను తేది 1-4-75 నుండి సెలెక్షను గ్రేడుకు ప్రమోషను ద్వారా నియమించియున్నారు. అప్పుడు నేను సెకండరీగ్రేడు స్కేలు రూ. 250-430 లో రూ. 350/- లు డ్రా జేస్తూ న్నాను తేది 1-1-75న మంజూరైన యింక్రిమెంటుతో, నేను రూ 360/-లు డ్రా జేస్తుండగా, నాకు సెలెక్షనుగ్రేడు పోస్టులో రూ. 290-520 స్కేలులో తేది 1-4-75న రూ. 356/- లుగా జీతనిర్ణయము జరుగుటవలన, తేది 1-11-75 నాటికి 360/- లు సెకండరీ గ్రేడు స్కేలులో జీతము పుచ్చుకొన్న నేను, తేది 1-11-75 నుండి 31-3-1976 వరకును గల 5 నెలల కాలములో సెలెక్షనుగ్రేడు స్కేలు రూ. 290-520లో ప్రతినెలా రూ. 356/- లనే డ్రా చేయవలసిన నష్టము కలిగించే పరిస్థితి యేర్పడినది. అంతేగాక ప్రతి సంవత్సరము నవంబరు నెలనుండి మార్చి నెలాఖరువరకునుగల 5 నెలలు తక్కువగా జీతము డ్రా చేయవలసిన దుస్థితిగూడ యేర్పడినది నేను యిట్లు నష్టపడవలసినదేనా ? పరిష్కార మార్గం చెప్పండి.

జవాబు : మీరు సెకండరీ గ్రేడు స్కేలు రూ 250 - 430 లో యింక్రిమెంట్ తేది 1-11-75 వరకును కంటిన్యూ అయి, ఆ తేదీననే, సెలెక్షను గ్రేడు స్కేలు రూ 290 – 520 లోనికి వచ్చుటకు, మీకు సెలెక్షనుగ్రేడు అప్పాయింట్ మెంటు ఆర్డరు యిచ్చిన నెల రోజుల లోపల ఆప్షను కోరుకొనుటకు అవకాశ ముంది మీరు అట్లు ఆప్షను కోరుకొనిన యెడల నష్ట పడవల పరిస్థితి యేర్పడకుండా పోతుంది. జి.ఓ.యంయస్. నెం. 234 ఫైనాన్సు మరియు ప్లానింగు డిపార్టుమెంటు తేది 22- 0-75 లోని 2 (బి)లో Employees appointed to the Selection grade posts in the Vacancies arising on or after 1st January 1974 but before 13th June 1975 in a Regular or clear Vacancy but not in short Vacancies like leave Vaeancies shall also have the benefit of opton to the Revised Scales of 1974 from the date of appointment to the Selection grade posts with the benefit of pay futation in accordance with the Principles Communlcated in Government order Second cited on the basis of their pay in the Selection grade Post" అని యున్న వివరణ మేరకును మరియు అందులోనే "The opton contemplate here should fe esericsed with in a Period of Six months Stipulated in the Government order Second cited or with in one month from the date of issue of order of appointment to the Selectin grade Post which ever is later" అనియున్న వివరణ మేరకు ఉపాధ్యాయులు గూడ ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటు మెమో నెం 103 ఇ 1/76-2 తేది 29-3-76 లోని ఆదేశము మేరకు ఆప్షను కోరుకొనవచ్చును. పరిశీలించి ఆప్షను కోరుకొని సత్ఫలితాన్ని పొందండి.

ప్రశ్న : కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసు ఆర్.ఒ.సి.వి. 3-2626/71 తేది 30-8-75 ద్వారా కమ్యూనికేటు చేయబడిన, సెకండరీ మరియు ఎలిమెంటరీ పాఠశాలల, కన్ఫరమ్ చేయబడిన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలో, నా నియామకపు తేది 14-6-52 గాను, ర్యాంకు నెం. 198 గాను, గంగ్రాడాయి జిల్లా పరిషత్ హైస్కూలులో పనిచేస్తూన్న మరియొక సెకండరీ గ్రేడు టీచరు శ్రీ సి. హెచ్. సుబ్బారావుగారి నియామకపు తేది 7-8-52 గాను ర్యాంకు నెం. 204 గాను చూపబడినను, సెలెక్షనుగ్రేడు అప్పాయింటుమెంటు ఉత్తరువులో సీనియరు టీచరైన నాకు, సెలెక్షనుగ్రేడు స్కేలు రూ. 290-520లో రూ. 356/-లు జీతముగా తేది 1-4-75 నుండి నిర్ణయించి, జూనియరు టీచరైన శ్రీ సుబ్బారావుగారికి ఆ తేదీ నుండి రూ. 400/- లుగా నిర్ణయించారు- ఒకే క్యాడరులో జూనియరు వేతనముకంటె సీనియరు వేతనము తక్కువగా నిర్ణయించబడి నప్పుడు, సీనియరు వేతనము జూనియరు వేతనముతో సమానముగా నిర్ణయించాలను ఆదేశము, యీ రివైజుడు జీతముల స్కేళ్ళకు సంబంధించిన మెయిన్ ఉత్తరువులో యున్నట్లుగా విన్నాను. ఇందుకు సంబంధించిన వివరములు తెలియజేయండి.

జవాబు : మీరిద్దరు ఒకే సంవత్సరములో సర్వీసులో ప్రవేశించి యున్నప్పటికిని, మీరు ఎయిడెడ్ పాఠశాలలోను, ఆయన జిల్లాబోర్డు పాఠశాలలోను ప్రవేశించియుందురు. అప్పుడు, ఎయిడెడ్ పాఠశాలలోను, జిల్లాబోర్డు పాఠశాలలలోను విభిన్న జీతముల స్కేళ్ళు అమలుజరుగుటవల్ల అప్పటినుండి మీ రుభయులు పుచ్చుకొను జీతాలలో యేర్పడిన తేడామేరకు ఇప్పుడు గూడ సెలెక్షనుగ్రేడు జీతనిర్ణయములో తేడా కన్పిస్తుంది. అయితే సీనియరు వేతనముకంటె, జూనియరు వేతనము యెక్కువగా నిర్ణయించబడగల పరిస్థితి యేర్పడడం, బాధాకరమైన విషయమని తెలిసినదే! ఈ అసంబద్ధ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి, కనీసం జూనియరు వేతనముతో సమానముగా సీనియరు వేతనము మార్చబడునట్లుగా కృషిచేయవలసి యుంది. అయితే, రివైజుడు పే స్కేళ్ళకు సంబంధించిన మెయిన్ జి ఓ. యమ్. యస్. నెం. 180 ఫైనాన్సుమరియు ప్లానింగు డిపార్టుమెంటు తేది 15-7-75లో, యీ విషయములో యెట్టి ఆదేశము లేదుగాని, ఒకే క్యాడరులోనుండి తేది 1-1-74కు ముందు పాతస్కేలులో తక్కువ అంతస్థులో జీతము డ్రా జేస్తూన్న జూనియరునకు సీనియరుతో సమానముగా, యీ

రివైజుడు స్కేళ్ళలో ఒకే అంతస్థులో జీతము నిర్ణయించబడినప్పుడు, జూనియరు యింక్రిమెంటు తేది, సీనియరుకంటె ముందున్నప్పుడు, వీరిద్దరిమధ్య అసమానతలను తొలగించదానికి జూనియరు యింక్రిమెంటు తేదికి సీనియరు మార్చుకొనుటకు మాత్రమే అవకాశము కలిగించారు ఆ జి ఓ ద్వారా కమ్యూనికేటు చేయబడిన రివైజుడు స్కేల్సు ఆఫ్ పే రూల్సు లోని 7 (1) లోని రెండవ పేరాను పరిశీలించండి.

## శ్రీ జి. వి. వి. ప్రసాదరావు,

### సామర్లకోట, తూ. గో. జిల్లా.

ప్రశ్న : సెకండరీ గ్రేడు టీచరునైన నన్ను మా సామర్లకోట మ్యునిసిపాలిటీ అధికారులు తేది 26-10-68న హయ్యరు గ్రేడు పోస్టులో నియమించి తేది 1-11-1973 నుండి మాత్రమే ఆ పోస్టును అఫ్ గ్రేడు చేసి యున్నారు. ఇటీవల నేను గవర్నమెంటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమోరాండం నెం 271-హెచ్ 1/72 తేది 24-5-72న, మ్యునిసిపాలిటీ అధికారుల దృష్టికితీసుకొనిరాగా యీమెమోరాండం పుట్టినతేది 20-1-73 నుండి 24-5-72 వరకు మాత్రమే యిందుకు సంబంధించిన ఎరియర్సు తిరిగి బట్వాడా జేశారు. ఈ మెమోరాండంలో హైయ్యరు గ్రేడు పోస్టులో నియమించిన తేది నుండి అప్ గ్రేడు చేయాలని స్పష్టమైన వివరణ లేదని సందేహము వెలిబుచ్చుతున్నారు. ఈ విషయంలో మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

జవాబు : మీ మ్యునిసిపాలిటీ అధికారులు వెలిబుచ్చిన సందేహము సమర్థనీయముగా లేదు ప్రదేశ్ ప్రభుత్వం జి ఓ. యం. యస్. నెం. 942 ఎడ్యుకేషన్ తేది 12-12-1966 ద్వారా సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు పనిచేస్తున్న హైయ్యరు గ్రేడుపోస్టులను అఫ్ గ్రేడు చేయాలని జారీచేసిన అదేశమునకు విద్యాశాఖా డైరక్టరుగారు అర్. సి. నెం. 116 బి II - 1/69 తేది 2-4-69 ద్వారా యిచ్చిన వివరణ యీ జి. ఓ. లోని ఆదేశమునకు అనుగుణ్యముగా లేకపోవుట వలన గవర్నమెంటు ఆ వివరణను మార్పుచేస్తూ, గవర్నమెంటు మెమో నెం. 3170-షెచ్. 1/71-1 తేది 12-10-1971ద్వారా ఆదేశించియున్నారు ఆ అదేశమును మీరు మ్యునిసిపాలిటీ దృష్టికి తీసుకొని వచ్చిన మెమోరాండము ద్వారా తేది 24-5-72న తిరిగి ప్రభుత్వము జారీచేసింది. ఈ మెమోరాండంను పరిశీలించినపుడు యెట్టి సందేహము లేకుండా, సెకండరీ గ్రేడు టీచరు, హయ్యరు గ్రేడు పోస్టులో పోస్టుచేయబడిన తేది నుండి లేక ఆ పోస్టులో పనిచేస్తూన్నప్పటి నుండి యెట్టి షరతులు లేకుండా అప్‌గ్రేడు చేయాలను విషయము స్పష్టము కాగలదు. అట్లు మీ మ్యునిసిపల్ అధికారులను అభ్యర్థించి న్యాయమును పొందండి.

★

---

### ప్రభుత్వేతర ఉపాధ్యాయ

# పెన్షనర్ల సమస్యలు

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలనీ, దేశ జీవనాడులనీ, వారి సేవలు పవిత్రాలనీ అమూల్యాలనీ ఊకదంపుడు ఉపన్యాసాలు రేడియోల్లో, పత్రికల్లో ఈ సంవత్సరంకూడా కొనసాగినయ్.

కాని జీవితాన్ని వృత్తి కర్పించి, రిటైరయిన టీచర్లయెడ ఇప్పటికీ ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపుతూనే ఉంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక రూల్సు, ప్రభుత్వేతర ఉద్యోగులకు మరొక రూల్సుతో ఇప్పటికీ పక్షపాత విధానిం అమలుపరుస్తున్నది. ఇదీ ప్రభుత్వం ఆచరణలో వారి సేవలకిస్తున్న ప్రతిఫలం !

పెరిగిన ధరవరుల్లో కుటుంబం గడవాలన్నా, మనిషి జీవించాలన్నా ఎంత అవసరమో ప్రభుత్వానికి తెలియందుగాదు. ఉపాధ్యాయుల కనీస పెన్షన్ రు 100/- లు అయినా ఉండాలని ఓవైపు ఆందోళన జరుగుతున్నా ప్రభుత్వం రు 45/- లుగా కనీస పెన్షన్ నిర్ణయించింది. దాన్ని ప్రభుత్వేతరోపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని మళ్ళీ ఆందోళన చేసిన తర్వాత 1977 మేనెలలో జి. ఓ నెం. 571 జారీ అయింది. తీరా చూస్తే అది కొండను తవ్వి ఎలుకను బట్టిన సామెత అయింది.

ఆర్థిక సహాయం, అదనపు సహాయం అన్నీ కలిపి రు45/-లకు తక్కువ పెన్షన్ తీసుకొంటున్న వారికి ఆ జి. ఓ వర్తిస్తుందని అందులో వివరణ ఉంది తీరా ఆచరణలో చూస్తే 1961 కి పూర్వం రిటైరై ఇంకా బ్రతికి ఉన్న ఏ కొద్ది మందికో ఉపయోగించేదిగా ఆ జి ఓ ఉంది. 1961-72 ల మధ్య రిటైరైన వారికి ఆ జి ఓ వర్తింపజేసే విషయం మళ్ళీ సందేహాలు వచ్చినయ్. వీళ్ళకు ట్రిబుల్ బెనిఫిట్ స్కీము వర్తిస్తుందనీ; పెన్షనూ, అదనపు ఆర్థిక సాయం. మేనేజిమెంటు కంట్రిబ్యూషన్ కూడా కలిపి ఆ మొత్తానికి తగ్గితే అపుడు మిగిలింది కలపాలన్నారు. పెన్షన్, అదనపు సాయందప్ప, ఏ మేనేజిమెంటు కంట్రిబ్యూషన్ ఇస్తున్నట్టు ఉదాహరణలులేవు ట్రిబుల్ బెనిఫిట్ అంటే ఏమిటో వివరించండని ఎన్ని విన్నపాలు చేసుకొన్నా విజ్ఞప్తులు పంపుకొన్నా అధికారుల వద్దనుండి గాని, మంత్రి వర్యుల నుండిగాని సమాధానాలు లేవు. మరి ఈ జి. ఓ ఇన్ని తికమకలతో ఎందుకు తయారయిందో, దీని ద్వారా టీచర్లకు లాభమేమిటో ఇప్పటికీ తేలని సమస్యే.

ఇది ఇలా ఉంటే 1970 సమ్మె సందర్భంలో అప్పటి ముఖ్య మంత్రి 1969 నుండి లిబరలైజ్‌డ్ పెన్షన్ స్కీము వర్తింప జేస్తామని వాగ్దానం చేయటం జరిగింది. మళ్ళీ 7-4-77న యమ్. యల్. సిలు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధుల సమక్షంలో 21 అంశాలపై జరిగిన ఒప్పందంలో లిబరలైజ్‌డ్ పెన్షన్ స్కీము 1969 నుండి వర్తింప జేస్తామని, ఆర్థిక సాయం మాత్రం 1-4-77 నుండి ఉంటుందనీ ముఖ్యమంత్రి అంగీకరించటం

జరిగింది. ఇతర పెన్షనర్ల కిచ్చు రు10/-ల అదనపు సాయం కూడ వీరికిచ్చుటకు అంగీకరించారు. తీరా వచ్చిన మినిట్స్ గాని, జారీ అయిన జి. ఓలు గాని చూస్తే ఆ విషయాన్ని గురించిన ప్రస్తావనేలేదు. ఇది వాగ్దాన భంగంగాదా? నమ్మించి మోసం చేయుటం గాదా?

యన్. జి.ఓ పెన్షనర్లకు 1- 0-76 నుండి పెంచబడిన 10 శాతండి. ఎ,1-10-77నుండి పెంచబడిన 10 శాతం డి.ఎ ఇంతవఱకు ప్రభుత్వేతర టీచర్ పెన్షనర్లకు వర్తింపజేయలేదు. అదొక్కటేనా?

యన్ జి ఓ పెన్షనర్లకున్న (1) $\frac{33}{80}$ పెన్షన్ ప్రాక్షన్ (2) 5 సం లవెయిట్‌జీ సర్వీసు వర్తింపు (3) మరణసమయంలో దహన సంస్కారాలకు ఆర్థిక సాయక మొదలైన సదుపాయులు లేవు. అసలు "యన్.జి ఓ పెన్షనర్‌తో ప్రభుత్వేతర టీచర్ పెన్షనర్లుకూడా సమానమే "అను ప్రిన్సిపల్ ప్రభుత్వం ఇంత వరకు అంగీకరించలేదు అది పూర్తయితే చాలాసమస్యలు వాటంతటవే పరిష్కారమవుతాయి.

1973 ఏప్రియల్‌కు ముందు రిటైరైనఉపాధ్యాయుల్లో చాలా మంది మరణించి యున్నారు. ఆట్టివారి భార్యలు సాంఘిక భద్రత లేక పలుఇక్కట్లు పాలవుతున్నారు వారికి ఓల్డ్‌ఏజ్ ఫెమిలీ పెన్షన్ రూల్సు కిందతెచ్చి ప్రతివారికి, రు 20 లవంతున ఇచ్చే నిబంధన ప్రభుత్వం వెంటనే కల్పించాల్సిఉంది

కొందరు నాన్ గవర్న్‌మెంటు టీచర్లు కుటుంబ సంక్షేమనిధి కింద నెలనెలా 10రు లవంతున చెల్లించి రిటైరై యున్నారు వారు కట్టిన డబ్బు, దానివడ్డీ ఇచ్చే ఏర్పాటు ఇంతవరకు ప్రభుత్వం చేయలేదు.

యన్. జి ఓ పెన్షనర్లు రిటైర్ మెంట్ తేదికి 18 నెలల ముందు పెన్షన్ ఫారాలు ఎ. జి ఆఫీసుకు పంపి రిటైర్‌మెంటు తేది నాటికి పెన్షన్ పొందు నిబంధన అమల్లో ఉంది దాన్ని ప్రభుత్వేతర ఉపాధ్యాయులకు కూడా ఖచ్చితంగా అమలు పరచాలి

సోషలిస్టు దేశాల్లో 60 నుండి 90 శాతం వరకు పెన్షన్ ఇస్తుండగా, 60 ఏళ్ళ రిటైర్‌మెంట్ వయసు ఉండగా, రిటైర్ అయిన తర్వాతకూడా ఉద్యోగంచేస్తే జీతంతోపాటు పెన్షన్ ఇస్తుండగా 'సోషలిజం' పేరు చెప్పుకొంటున్న మన దేశంలో ఆ సదుపాయాలేలేవు. అవి అందని ఆశలుగా కన్పిస్తున్నాయి.

కాన ప్రభుత్వం మాటలకూ - చేతలకూ సమన్వయం కుదరాలంటే యీ క్రింది చర్యలు వెంటనే తీసుకోవాలి.

1. యన్.జి ఓ. పెన్షనర్లతోపాటు ప్రభుత్వేతర పెన్షనర్లు కూడా సమానమే అనే ప్రిన్సిపల్ వెంటనే అంగీకరించి, ఆ సౌకర్యాలన్నీ కలుగజేయాలి.

2. దఫదఫాలుగా పెంచిన అదనపు సాయంతోపాటు అందరికీ రు 100/- లు మినిమం పెన్షన్ ఇవ్వాలి.

3. 1966 నుండి లిబరలైజ్‌డ్ పెన్షన్ స్కీము అందరికీ వర్తింపజేయాలి.

★




# టాన్సిలైటిస్

డా. యమ్. రామారావు
ప్రజావైద్యశాల, విజయవాడ

టాన్సిల్స్ గొంతులో పల రెండు ప్రక్కలా ఉంటాయి. ఇవి "లిఫ్" గ్రంధుల వంటివి ఈ గ్రంధులకు బాక్టీరియాజాతికి చెందిన క్రిములు సోకుట వలన ఈ వ్యాధి చిన్న పిల్లలకు ఎక్కువగా వస్తుంది.

**లక్షణాలు :** గొంతులో మంట, నొప్పితో ప్రారంభమవుతుంది. జ్వరం వస్తుంది మింగటం కష్టమవుతుంది. గొంతు పరీక్షిస్తే టాన్సిల్సు, దానిచుట్టూఉన్న భాగం కంది ఉంటుంది. కొన్ని సందర్భాల్లో పచ్చటి చీము పొక్కులు కన్పిస్తాయి. కొద్ది మందిలో మెడపై నున్న గ్రంధులు వాస్తాయి కొన్ని సందర్భాల్లో జలులు తర్వాత ఈ వ్యాధి రావచ్చు.

**చికిత్స:** పెన్సిలిన్ రోజుకు 4లక్షల యూనిట్ల చొప్పున ఇవ్వాలి, జ్వరం ఎక్కువగా ఉన్నపుడు ఎ పి సి మాత్రలు వాడవచ్చు పెన్సిలిన్ పడని రోగులను "టెట్రాసైకినిన్" 250 యం యల్ రోజుకు 4గొట్టాల చొప్పున వాడాలి గోరు వెచ్చని నీటిలో ఉప్పువేసి పుక్కిలించుట వలన నొప్పిచాలా వరకు తగ్గుతుంది రోగికి విశ్రాంతి అవసరం ఈ జబ్బు మళ్ళీమళ్ళీ రావచ్చు అటువంటి సందర్భాల్లో అపరేషన్ చేయించి టాన్సిల్సు తీసివేయించుకొనుట మంచిద

టాన్సిల్సు విపరీతంగా పెరిగి ఆహారం తీసుకోటానికి, గాలి పీల్చటానికి ఇబ్బంది కలిగించవచ్చు. అలాంటప్పుడు ఆపరేషన్ చేయించుకోవటం మంచిది. టాన్సిలైటిస్ తగ్గిన తర్వాత కూడా టాన్సిల్స్‌లో కొన్ని క్రిములు మిగిలి ఉంటాయి. అవి తయారుచేసే విషక్రిములవలన కీళ్ళజబ్బు, గుండెజబ్బు, మూత్రపిండాలజబ్బు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆపరేషన్ చేయించుకోవటంద్వారా వీటిని నివారించవచ్చును.

★



# నియమ నిబంధనలు!

# క్రమ శిక్షణా చర్యలు

— శ్రీ బి. నరసింహారావు.

ఉద్యోగులు నేరాలుగాని, తప్పులుగాని చేసినప్పుడు, ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహింపనప్పుడు వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయి. వారికి శిక్షలు విధింపబడతాయి.

ఆ సందర్భాల్లో ఉద్యోగులకు విధించే శిక్షలూ, అనుసరింప వలసిన విధానాలు జి. ఓ. యం. యస్. నెం. 1376 తేదీ 28-11-63, వర్గీకరణ, నియంత్రణ, నివేదనా నియమాలు (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్ రూల్స్) లో నిర్దేశింప బడ్డాయి.

## వివిధ రకాల శిక్షలు

ఉద్యోగులపై ఈ క్రింది శిక్షలు విధింప బడవచ్చు.

(1) అభిశంసన (2) అపరాధ రుసుము (3) ఇంక్రిమెంట్ అపుదల (4) లోయర్ ర్యాంక్‌కి తగ్గింపు లేక క్రింది గ్రేడ్‌కు తగ్గింపు లేక సీనియారిటీ లిస్టులో క్రింది స్థానానికి తగ్గింపు (5) ఉద్యోగివల్ల జరిగిన ద్రవ్య నష్టాన్ని పూర్తిగాగాని, కొంతగాని వసూలు (6) నిర్బంధ పదవీ విరమణ (7) పదవినుండి తొలగింపు (8) బర్తరఫ్ (9) సస్పెన్షన్.

వీనిలో అపరాధరుసుము ఆఖరితరగతి (లాస్ట్‌గ్రేడ్) ఉద్యోగులపై మాత్రమే విధించబడుతుంది. తక్కినవి అందరు ఉద్యోగులపై విధించబడతాయి.

పదవినుండి తొలగింపు (రిమూవల్ ఫ్రం సర్వీస్)కు బర్తరఫ్ (డిస్మిసల్)కు భేదం ఉన్నది. పదవినుండి తొలగించబడ్డ ఉద్యోగికి భవిష్యత్తులో ఏ ఉద్యోగంలోనన్నా క్రొత్త అభ్యర్థులు చేరినట్లు చేరే అర్హత ఉంటుంది. కాని బర్తరఫ్ చేయబడ్డ ఉద్యోగికి భవిష్యత్తులో ఏ ఉద్యోగంలోను చేరే అర్హత సాధారణంగా ఉండదు.

ప్రొబేషన్ పీరియడ్ పెంచడంవల్ల కాని, పరిపాలనా సంబంధమైన కారణాలవల్లగాని ఉద్యోగికి ఇంక్రిమెంట్లు ఆపబడ్డప్పుడు అది శిక్ష క్రిందికి రాదు.

తాత్కాలికంగా ప్రమోషన్ పొందిన ఉద్యోగులు పోస్టులు లేక తిరిగి పూర్వపు స్కేలుకు తగ్గించబడ్డప్పుడు అది శిక్ష క్రిందికి రాదు.

ఈ శిక్షలలో అభిశంసన, అపరాధరుసుము, ప్రమోషన్ లేక ఇంక్రిమెంటు అపుదల చిన్న శిక్ష (మైనర్ పనిష్‌మెంటు) లుగాను; క్రింది గ్రేడుకు తగ్గింపు నిర్బంధ పదవీ విరమణ, ఉద్యోగం నుండి తొలగింపు, బర్తరఫ్ పెద్ద శిక్ష (మేజర్ పనిష్ మెంటు)లు గాను లెక్కింపబడతాయి.

ఉద్యోగిపై చేయబడ నేరారోపణ తీవ్రమైనదై, ఆ నేరాని కీయవలసిన శిక్ష పెద్దదైనప్పుడు సాధారణంగా ముందు ఉద్యోగిని ఉద్యోగం నుండి తాత్కాలికంగా తొలగించి (సస్పెండు చేసి) అతనిపై విచారణ జరుపుతారు. తాత్కాలిక తొలగింపు (సస్పెషన్) దానంతట అది శిక్ష కాదు విచారణ తర్వాత తాత్కాలిక తొలగింపును మొత్తంగాని, కొంతగాని శిక్షగా నిర్ణయించవచ్చు. అప్పుడది శిక్ష ఔతుంది.

## శిక్ష విధించేందుకు అనుసరించవలసిన విధానం

శిక్ష విధించేందుకు అనుసరించే విధానం పెద్ద శిక్షకు ఒక విధంగాను, చిన్న శిక్షకు ఒక విధంగాను ఉంటుంది పెద్ద శిక్ష విధించేందుకు అనుసరించ వలసిన విధానం చాలదీర్ఘంగా ఉంటుంది. ఇందులో చాల స్థాయి లున్నాయి.

1. ప్రాథమిక విచారణ (ప్రిలిమినరీ ఎన్‌క్వైరీ) :— ఉద్యోగి పై చేయబడ్డ నేరారోపణలపై ముందుగా ప్రాథమిక విచారణ జరగాలి. ఉద్యోగి ఏ అధికారి క్రింద పనిచేస్తున్నాడో ఆ అధికారి ప్రాథమిక విచారణ జరుపుతాడు ప్రాథమిక విచారణలో ఉద్యోగి పై ఆరోపించబడ్డ నేరాలపై తగిన సాక్ష్యం సేకరించబడుతుంది. ప్రాథమిక విచారణలో ఉద్యోగి నేరాలపై తగిన సాక్ష్యం లభించ నప్పుడు అతనిపై క్రమశిక్షణా చర్య ఉపసంహరించబడుతుంది ప్రాథమిక విచారణలో ఉద్యోగి నేరాలపై తగిన సాక్ష్యం దొరికినప్పుడు అతనిపై శాఖావిచారణ (డిపార్ట్‌మెంటల్ ఎన్‌క్వైరీ) లేక మామూలు విచారణ (రెగ్యులర్ ఎన్‌క్వైరీ) ప్రారంభమౌతుంది.

సాధారణంగా ఉద్యోగిపై చేయబడ్డ ఆరోపణలపై అతని వివరణ (ఎక్స్‌ప్లనేషన్) కోరబడుతుంది. ఐతే ఇది నిర్బంధం కాదు.

2. విచారణాధికారి (ఎన్‌క్వైరీ ఆఫీసర్) నియామకం :— ఉద్యోగిపై విచారణకు సాధారణంగా ఒక విచారణాధికారి నియమించబడతాడు. విచారణాధికారి నిష్పక్షపాతి ఐనవాడు, నేరారోపణ చేయబడ్డ ఉద్యోగిపట్ల అభిమానంగాని లేనివాడూ అయి ఉండాలి.

3. నేరారోపణ పత్రం (చార్జిషీట్) అందచేత :- ప్రాథమిక విచారణలో సేకరించబడ్డ సాక్ష్యం ఆధారంగా విచారణాధికారి ఉద్యోగికి ఒక చార్జిషీట్ ఇస్తాడు. చార్జిషీట్‌లో ఉద్యోగిపై

చేయబడ్డ నేరారోపణ (చార్జి) లేక నేరారోపణ క్రింద దానికి సంబంధించిన ఆధారాలు, ఉద్యోగిపై చర్యకు దారి తీసిన ఇతర పరిస్థితులు వివరించబడతాయి. చార్జిషీట్‌లోని నేరారోపణలన్నీ స్పష్టంగా, అసందిగ్ధంగా ఉండాలి

చార్జిషీట్‌లో ఉద్యోగిపై విధించ బడవలసిన శిక్ష వ్రాయ బడరాదు

'పై నేరారోపణల పై మీ మీద తగు శిక్షణాచర్య 'ఎందుకు తీసుకోరాదో కారణం చూపించండి

—తేదీలోపల (ఇక్కడ తేది ఉదహరించాలి) మీరు మీతరపున సమర్పింపదలచిన విషయాలను వ్రాతపూర్వకంగా సమర్పించండి పై తేదిలోపల మీరువిరక మైన వ్రాతపూర్వక వాఙ్మూలాలను (స్టేట్ మెంట్)సమర్పింపక పోయినట్లయితే మీరు చెప్పవలసింది ఏమీ లేదనే దృష్టితో విచారణ కొన సాగుతుంది

—అనే మాటలతో చార్జిసీట్ ముగుస్తుంది ఆ చార్జిషీట్ ఈ క్రింది ప్రశ్నాపరంపర.(క్వశ్చనైర్, ఉద్యోగికి పంపబడుతుంది

1. పై నేరారోపణలలో దేని విషయంలోనైనా అది చేయబడిన పద్ధతిపై (ఫారం) మీకు అభ్యంతరం ఉన్నదా?

2. మీ తరపున పంపే వ్రాతపూర్వక వాఙ్మూలంతో పాటు ఈ క్రింది పద్ధతులలో ఒకదాని తర్వాత మీరు మీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవచ్చు.

    I మీసమక్షంలో జరిగే మౌఖిక విచారణ (ఓరల్ ఎంక్వయిరీ)

    II మౌఖిక విచారణ లేకుండా స్వంతవాదన విన్పించటం

- ఇందులో మీరు ఏ పద్ధతి ఎన్నుకుంటారో తెలియజేయండి మిరు మొదటి పద్ధతిని ఎన్నుకొంటే మీపై చేయబడ్డ నేరారోపణలు నిరూపించేందుకు ఈ క్రింది సాక్షులు పిలవబడతారు.

    1 ప్రాథమిక విచారణలో మీ సమక్షంలో విచారింపబడినవారు. (పేర్లు ఇవ్వబడతాయి)

    II ఇంతవరకు సమక్షంలో విచారింపబడనివారు. (పేర్లు ఇవ్వబడతాయి)

3 మీరు వ్యక్తిగతంగా సాక్ష్యం ఇవ్వదలుస్తారా? అయితే ఏ విషయాలమిద?

4. మి తరపున ఎవరినైన సాక్షుల్ని తీసువస్తారా? తెస్తే వారి పేర్లు, వారే విషయంమిద సాక్ష్యం ఇచ్చేది తెలియ జేయండి

**సూచన** :— విచారణ పూర్తిఅయిన తర్వాత మీరు మీ తరపున ఇంకొక వ్రాతపూర్వక వాఙ్మూలం సమర్పించాలనుకుంటే అలాగే యివ్వవచ్చు

— పై ప్రశ్నపరంపరకు ఉద్యోగి సమాధానం వ్రాసి పంపాల్సి ఉంటుంది. (సశేషం)

# తరగతిగది

—శ్రీ తిరునగరి

తరగతి గదినిండా
దయనీయ నికృష్ట స్థితి
గాలీ వెలుతురూ రాని గదిలో
పూలవంటి బాలలు
బెంచీకి ఏడుగురు
ఓటు చాలక
నిరంతర యుద్ధాలు జరుపుదురు
పిరియడ్‌కో పంతులు... విడిగా
గొంతు చించు కొందురు

—నన్నయ్య రచించాడు భారతం
అని తెలుగు పంతులు గోల
మైనస్ × మైనస్ = ప్లస్ అని
గణితం మాష్టారి గొడవ
అమోనియా పుట్టుక గూర్చి
అదే పనిగా శాస్త్ర బోధకుని లెక్చర్
ప్రాక్టికల్‌గా చూపుదామంటే
ప్రయోగ శాలలకే పడింది ఫ్రాక్చర్
శతాబ్దాలనాటి పనికి రాని పాఠ్యాంశంతో
చరిత్రోపన్యాసకుని పానిపట్టు యుద్ధం
హేతువాదాని కందని కథలో తలదూర్చి
హిందీ పండితుని 'దీపక రాగా' లాపం

ఈ పాఠాలు
రేపటి తరానికి
ఏ బాటలు వేస్తాయి ?
ఈ అంధకార బంధితులు ఎదిగితే
ఏ వెలుగుల్లోకి పయనిస్తారు !

ప్రపంచాన్ని ప్రయోగ శాలలో చూడనివ్వని విద్యావిధానం పని రానిదే కాదు... ప్రమాదకరమైందీను.

మొదలంట నరకాలి దీని మూలం
లేకపోతే వృద్ధికాదు జాతి వికాసం,

★

# శరీరంలో శక్తి

మనం తీసుకొన్న ఆహారం శరీరంలోకి పోయి వేడిగా, శక్తిగా మారిపోతుంది. ఆ వేడిని, శక్తిని, కేలరీలలో కొలుస్తారు. వెయ్యి గ్రాముల నీటి వేడి ఒక సెంటీగ్రేడ్ పెరగటానికి కావలసిన వేడిని ఒక కేలరీ అంటారు.




ఈ శీర్షికను అందరూ అభినందించారు పూర్తి వివరాలు పంపండి. అవి మ్యాచువలు బదిలీలు ఏర్పాటుచేసుకోవటానికి అనుకూలంగా వుంటాయి. సం॥

కరీంనగర్ జిల్లాకు : ఆర్. వెంకటయ్య. గ్రేడ్ I తెలుగు పండిట్, జడ్ పి హైస్కూలు, లింబా-కె, నిర్మల్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లా.

## వరంగల్ జిల్లాకు

ఎస్. రామగోవిందం, జెడ్. పి. హైస్కూలు, లింబా-కె, నిర్మల్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లా

## కరీంనగర్ లేక వరంగల్ జిల్లాలకు

జి లింగారెడ్డి, జె. యల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోథ్, ఆదిలాబాద్ జిల్లా

## మెదక్ జిల్లాకు

యం. డి. యూసఫ్. డ్రాయింగ్ టీచర్, జడ్. పి. హైస్కూలు, లింబా-కె, నిర్మల్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లా.

## కర్నూలు జిల్లాకు (కర్నూలు సమితికి)

జి చంద్రశేఖర రెడ్డి, సెకండరీగ్రేడ్. యు. పి. స్కూలు, పోతులపాడు. అలంపూరు సమితి, మ. నగర్ జిల్లా

## ప్రకాశం జిల్లాకు (తర్లుపాడు లేక ఉలవపాడు సమితులు)

పి. వి. సుబ్బారావు. సెకండరీ గ్రేడ్. పి యస్.యు,యస్; చిన నాగంపల్లి, (వయా) యస్. ఆర్. పురం, ఉదయగిరి తాలూకా, నెల్లూరు జిల్లా.

కె శ్రీరామమూర్తి సెకండరీ గ్రేడ్ జడ్ పి. హైస్కూలు, మాధపురం, భోనగిరి తాలూకా, నల్గొండ జిల్లా.

## గుంటూరు జిల్లాకు (నల్లపాడు సమితికి)

షేక్ హుస్సేన్, సెకండరీ గ్రేడ్, తోలేరు, భీమవరం తాలూకా ప గో. జిల్లా.

(నర్సరావుపేట సమితికి)

కె వెంకటసుబ్బయ్య (రెడ్డి), పి యస్ యు. పి యస్; రాయవరం, తర్లుపాడు పంచాయితీ సమితి, ప్రకాశం జిల్లా.

కె. రామకృష్ణయ్య సెకండరీ గ్రేడ్, జడ్.పి. హెచ్.యస్ ఉలవపాడు. కందుకూరు తాలూకా, ప్రకాశం జిల్లా.

## విశాఖ జిల్లాకు

ఎ. ఎ రామం, గ్రేడ్ II తెలుగు పండిట్, యస్. యు. పి స్కూలు, పట్టువర్ధనం, శ్రీకాకుళం జిల్లా.

## కడప జిల్లాకు

కె ఖాశిం, సెకండరీ గ్రేడ్, పి. యస్. యి. స్కూలు, పుట్లూరు, కొశనాపల్లి పోస్ట్, ద్రోణాచలం తాలూకా, కర్నూలు జిల్లా.

## కృష్ణా జిల్లాకు

కె. సత్యవేదం, వీవింగ్ టీచర్, జడ్. పి. హైస్కూలు, తుళ్ళూరు, గుంటూరు తాలూకా, గుంటూరు జిల్లా.

బి. నాగేశ్వరరావు. బి.ఏ.బి.యిడి; పి.యస్.యు పి.యస్. చిన్న కంబిరడ్డిగారిపల్లి. నూతనకల్వ పోష్టు, (వయా) జి కొత్తపల్లె, వాయల్పాడు తాలూకా, చిత్తూరు జిల్లా.

యస్ జనార్ధనరావు. బి ఎ బి.యిడి; జడ్.పి హెచ్.యస్. కందుకూరు, ఖమ్మం జిల్లా.

## అనంతపూర్ జిల్లాకు

కె శ్యామప్రసాద్, బి. యిడి, (సైన్సు), ప్రభుత్వ జూనియర్ కాలేజి, బొమ్మసముద్రం, చిత్తూరు జిల్లా.

## తూ. గో. జిల్లాకు

టి. సుబ్బారావు, సెకండరీ గ్రేడ్, పి యస్. యి యన్. రెడ్డిచెర్వు, వయా, దువ్వ, (పెరవలి సమితి) ప. గో. జిల్లా.

యస్. కృపావతి, సెకండరీ గ్రేడ్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గొంది, సీతన్నపేట సమితి, శ్రీకాకుళం జిల్లా.

## మెదక్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు

యస్. వెంకటేశ్వర్లు, సెకండరీ గ్రేడు, యస్.యి.స్కూలు, దొడ్డదేవరపాడు, వయా వీరుళ్ళపాడు, కృష్ణాజిల్లా.

## ఖమ్మం జిల్లాకు

కె. రామకృష్ణారెడ్డి, బి. యిడి. (లెక్కలు) పి యస్. యు. పి యస్; విస్సాకోడేరు, భీమవరం తాలూకా, ప. గో. జిల్లా.

## నల్గొండ జిల్లాకు (హుజూర్‌నగర్ లేక కోదాడు సమితులకు)

టి. లక్ష్మయ్య, పి. యస్ లింగాలపల్లి, ముప్పిబండ పోష్టు, అశ్వారావుపేట సమితి, ఖమ్మంజిల్లా

★




## సూర్యకుటుంబం: సేకరణ స్వామి

మన పాలపుంతలోగల పదివేలకోట్ల నక్షత్రాలలో సూర్యుడు ఒక నక్షత్రం మనకు అతి సమీపంలోవున్న నక్షత్రంకూడా సూర్యుడే.

సూర్యుని వ్యాసం 8,64,000 మైళ్ళు అనగా సూర్యుడు భూమికంటె 1 లక్షలరెట్లుపెద్ద. సూర్యునిచుట్టు 9 గ్రహాలు, 58 ఉపగ్రహాలు తిరుగుతున్నాయి ఇటీవల కనుగొనిన క్రొత్త గ్రహంతో 10 గ్రహాలు అవుతాయి. సూర్య కుటుంబంలోవున్న ద్రవ్యరాశి 100 అనుకొనిన. అందులో సూర్యునిలో 99.85 ద్రవ్య రాశి వుండగా మిగతా గ్రహాలు ఉపగ్రహాలు అన్నిటితో కలిసి 0.15 ద్రవ్యరాశి వుంది.

సూర్యుడు మిల్క్‌వే కేంద్రంచుట్టూ సెకండుకు 200 మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తూ 25 కోట్ల సంవత్సరాల కొకసారి తిరుగుతున్నాడు.

సూర్యుని చుట్టూ తిరుగుచున్న గ్రహాలు ఉపగ్రహాలు.

**1. బుధగ్రహం :** సౌర కుటుంబంలో అతి చిన్నది, సూర్యునికి చేరువలో వున్నది. దీని వ్యాసం 2900 మైళ్ళు. అది సూర్యునికి 3,80,00,000 మైళ్ళ దూరంలో వుండి సెకండుకు 32 మైళ్ళ వేగంతో 88 రోజుల కొకసారి సూర్యుని చుట్టూ తిరుగుతున్నది. తనచుట్టూ తాను 59 రోజుల కొకసారి తిరుగుతున్నది.

**2. శుక్రగ్రహం :** భూమికి ఇటువైపు సమీపంలోవుండి ప్రాణికోటి వుండుటకు అవకాశం వుంది అని శాస్త్రజ్ఞులు ఆశించిన గ్రహం అయితే అందుకు ఆధారాలు కనుపించలేదు. దాని వ్యాసం 7610 మైళ్లు. సూర్యుని చుట్టూ సెకనుకు 22 మైళ్ళ వేగంతో 225 రోజుల కొకసారి తిరుగుతూ తనచుట్టూ తాను 30 రోజుల కొకసారి తిరుగుతున్నది.

**3. భూమి :** మనం నివశిస్తున్న గ్రహం, యీ అనంత విశ్వంలో ప్రాణికోటి వున్నట్లు ఇంతవరకు తెలిసిన గ్రహం ఇదే. దీని వ్యాసం 9895 మైళ్ళు ఇది సూర్యునికి 9,30,00,000 మైళ్ళదూరంలోవుండి సెకనుకు 18½ మైళ్ళ వేగంతో సూర్యుని చుట్టు 365 రో. 9 గం. 48 ని. 46 సెకనుల కొకసారి తిరుగు తున్నది. తన చుట్టు తాను 24 గంటలలో కొకసారి తిరుగుతున్నది భూమికి ఉపగ్రహం (చందమామ) ఒకటి వున్నది దాని వ్యాసం 2160 మైళ్ళువుండి, భూమికి 2,39,000 మైళ్ళదూరంలో వుండి భూమిచుట్టు 27 రోజుల 7½ గంటలలో తిరుగుచున్నది.

**4. కుజగ్రహం :** దీనికి అంగారకుడనికూడా పేరు. భూమికి ఆటువైపు వుండి జీవరాశివుండుటకు అవకాశముందని శాస్త్రజ్ఞులు భావించిన గ్రహము ఇదికూడ. అయితే ఆధారాలు కనిపించలేదు దీని వ్యాసము 4221 మైళ్లు, ఇది సూర్యునికి 14,16,90,000 మైళ్ళదూరంలో వుండి సెకనుకు 15½ మైళ్ళ వేగంతో సూర్యుని చుట్టు 687 రోజుల కొకసారి తిరుగుతున్నది.

కుజునికి రెండు ఉపగ్రహాలు (చందమామలు) వున్నవి.

(1) ఫోబస్ :- వ్యాసం 7½ మై. దూరం 5,625 మై, ప్రదక్షిణ 7½ గం.

(2) డీమోస్ :- వ్యాసం 4 మై. దూరం 14,875 మై. ప్రదక్షిణ 30 గం.

**5. గురుగ్రహం :** దీని వ్యాసం 86,800 మైళ్లు. ఇది సూర్యునికి 48,33,00,000 మైళ్ళ దూరంలో వుంది. సూర్యుని చుట్టు 4333రోజులకొకసారి తిరుగుతు,తనచుట్టు తాను 10 గంటల కొకసారి తిరుగుతున్నది.

దీనికి 12 ఉపగ్రహాలు వున్నవి. సూర్య కుటుంబంలో బహుకుటుంబీకగ్రహం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 వ | ఉపగ్రహం | వ్యాసం | 180 మైళ్లు | దూరం | 1,13,000 మైళ్లు | ప్రదక్షిణ | | 12 గం. |
| 2 | ,, | వ్యాసం | 2000 మైళ్లు | దూరం | 2,62,000 మైళ్లు | ప్రదక్షిణ | | 16½ గం. |
| 3 | ,, | వ్యాసం | 1800 మైళ్లు | దూరం | 4,17,000 మైళ్లు | ప్రదక్షిణ | 3 రో. | 13 గం. |
| 4 | ,, | వ్యాసం | 3100 మైళ్లు | దూరం | 6,69,000 మైళ్లు | ప్రదక్షిణ | 7 రో. | 3 గం. |
| 5 | ,, | వ్యాసం | 2800 మైళ్లు | దూరం | 11,70,000 మైళ్లు | ప్రదక్షిణ | 16 రో. | 16 గం. |
| 6 | ,, | వ్యాసం | 100 మైళ్లు | దూరం | 71,20,000 మైళ్లు | ప్రదక్షిణ | 260 రో. | |
| 7 | ,, | వ్యాసం | 35 మైళ్లు | దూరం | 72,90,000 మైళ్లు | ప్రదక్షిణ | 260 రో. | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | ,, | వ్యాసం | 15 మైళ్లు | దూరం | 73,00,000 | మైళ్లు | ప్రదక్షిణ | 260 రో. |
| 9 | ,, | వ్యాసం | 14 మైళ్లు | దూరం | 130 00,000 | మైళ్లు | ప్రదక్షిణ | 625 రో. |
| 10 | ,, | వ్యాసం | 9 మైళ్లు | దూరం | 140,00,000 | మైళ్లు | ప్రదక్షిణ | 739 రో. |
| 11 | ,, | వ్యాసం | 35 మైళ్లు | దూరం | 146,00,000 | మైళ్లు | ప్రదక్షిణ | 739 రో. |
| 12 | ,, | వ్యాసం | 17 మైళ్లు | దూరం | 147,00,000 | మైళ్లు | ప్రదక్షిణ | 758 రో. |

**6. శని :** శనిగ్రహం గురించి రకరకాల కట్టు కథలు వ్యాప్తిలో వున్నాయి. ఒకటి మాత్రం నిజం అందరిని ఆకర్షించే అందాల, నాల్గు రింగులు కన్నుల పండువు చేస్తాయి. అవి పగిలిన గ్రహ శకలాలు. శనిగ్రహం చుట్టు తిరుగుతు వలయాలుగా ఏర్పడ్డాయి. శనివ్యాసం 71,500 మైళ్లు సూర్యునికి 88,63,00,000 మైళ్ళ దూరంలో వుండి, 29½ సం॥ల కొకసారి సూర్యునిచుట్టూ తిరుగుతున్నది.

దీనికి కూడా పది ఉపగ్రహాలు వున్నవి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎన్సిలేడస్ | వ్యాసం | 350 | మైళ్ళు, | దూరం | 1,48,000 మైళ్ళు | ప్రదక్షిణం | 33 గం |
| 2 | టెథీస్ | ,, | 500 | ,, | ,, | 1,83,000 ,, | ,, | 45 గం |
| 3 | డయోని | ,, | 500 | ,, | ,, | 2,34,000 ,, | ,, | 2 రో 17 గం |
| 4 | రీయా | ,, | 1000 | ,, | ,, | 3,27,000 ,, | ,, | 4 రో 12 గం |
| 5 | టైటన్ | ,, | 2850 | ,, | ,, | 7,59,000 ,, | ,, | 15 రో 23 గం |
| 6 | హైపీరియన్ | ,, | 300 | ,, | ,, | 9,20,000 ,, | ,, | 21 రో 6 గం |
| 7 | ఇయాపిటస్ | ,, | 300 | ,, | ,, | 22,10,000 ,, | ,, | 79 రో 8 గం |
| 8 | ఫోబ్ | ,, | 200 | ,, | ,, | 30,34,000 ,, | ,, | 550 రో |
| 9 | జేనస్ | ,, | 300 | ,, | ,, | 99,100 ,, | ,, | 18 గం |
| 10 | మిమాస్ | ,, | 300 | ,, | ,, | 1,15,000 ,, | ,, | 22½ గం |

**7. ఇంద్రుడు (యురేనస్).** పై గ్రహాలవరకు మన పూర్వులకు తెలుసు, ఇప్పుడు అదనంగా కనిపెట్టిన గ్రహాలు యివి. యురేనస్ గ్రహ వ్యాసం 30,880 మైళ్లు. ఇది సూర్యునికి 1,78,40,80,000 దూరంలోవుండి 84 సం 4 రోజులకు ఒకసారి సూర్యునిచుట్టు తిరుగుతూ, తన చుట్టు తాను 11 గంటలకు ఒకసారి తిరుగును. దీనికి 6 ఉపగ్రహాలు వున్నవి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| (1) | మిరాండ :- | వ్యాసం తెలియదు | దూరం | 81,000 మై. | ప్రదక్షిణ | 34 గం. |
| (2) | ఏరియల్ :- | వ్యాసం 600 మై. | దూరం | 1,19,000 మై. | ప్రదక్షిణ | 2½ రో. |
| (3) | అంబ్రియల్ :- | వ్యాసం 400 మై. | దూరం | 1,66,000 మై. | ప్రదక్షిణ | 4 రో. 3 గం. |
| (4) | టెటానియా :- | వ్యాసం 1000 మై. | దూరం | 2,72,000 మై. | ప్రదక్షిణ | 8 రో. 17 గం. |
| (5) | ఓబిరాన్ :- | వ్యాసం 900 మై. | దూరం | 3,64,000 | ప్రదక్షిణ | 13రో 11గం |

(6) డా. భట్టాచార్య దీనిని 1977లో కనుగొన్నారు. వ్యాసం 80 కి మీ.

**8. వరుణుడు (నెప్ట్యూన్) :** దీని వ్యాసం 27,700 మైళ్ళు. అది సూర్యునికి 2,79,67,00,000 మైళ్ళ దూరంలో వుండి, సెకండుకు 3½ మైళ్ళ వేగంతో 164 సం॥ 292 రోజుల కొకసారి సూర్యుని చుట్టు తిరుగుతూ తనచుట్టుతాను 15 గం॥ 48 నిముషములలో ఒకసారి తిరుగుచున్నది.

దీనికికూడా రెండు ఉపగ్రహాలు ఉన్నవి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ట్రైటన్ | వ్యాసం | 2111 మైళ్ళు | దూరం | 2,20,000 మైళ్ళు | ప్రదక్షిణ | 5రో 21 గం |
| 2 | నెరేడ్ | వ్యాసం | 200 మైళ్ళు | దూరం | 35,00,000 మైళ్ళు | ప్రదక్షిణ | 359 రో |

**9. యముడు (ప్లూటో) :** ఇది సూర్య కుటుంబములో చివరి గ్రహమని యింత వరకు భావించబడింది దీని వ్యాసం భూమి వ్యాసంలో సగం వుండవచ్చు. అది సూర్యునికి 367,00,0 ,000 మైళ్ళ దూరంలో వుండి, సెకండుకు 3 మైళ్ళ వేగంతో 247 సం 9 నెలలకు సూర్యుని చుట్టూ ఒకసారి తిరుగుతున్నది తనచుట్టూ తాను 6½ రోజుల కొకసారి తిరుగుతున్నది.

**10. దశమగ్రహం :** సూర్యునికి పదవ గ్రహమున్నదని యిటీవలే కనుగొన్నారు. దాని పూర్తి వివరాలు యింకా తెలియరాలేదు.

అలాగే కుజ గురుగ్రహాలమధ్య కొన్నివేల గ్రహశకలాలు సూర్యునిచుట్టు తిరుగుతున్నాయి. అవికూడా ఏదయినా ఒకగ్రహం పగిలిన ముక్కలు అయివుండవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.



# చెన్నుపాటి భవననిధి

గత నెలవరకు — రు 26,921-20

డా. కె. సుబ్బనాచారి, ప్రజావైద్యశాల, దుత్తలూరు, నెల్లూరుజిల్లా — 50

## నిజామాబాద్ జిల్లా

(శ్రీ వి. వి. ప్రసాదరావుగారి ద్వారా రు 191/-)

డా॥ కె. రమేశ్‌కుమార్, వర్ని — 5

శ్రీ జి. బాలముద్దయ్య, సిండికేట్ బ్యాంక్ ,, — 5

,, యం. రాజారావు కృష్ణా ఫెర్టిలైజర్స్ ,, — 5

,, సి. హెచ్. పట్టాభిరామయ్య, సి.పి యస్ ,, — 25

శ్రీమతి టి. భారతి, సి పి. యస్ ,, — 25

శ్రీ వి. వి. ప్రసాదరావు, యు. పి. యస్, శ్రీనగర్ — 20

,, పి సూర్యనారాయణ, పి. యస్, వర్ని — 5

,, యు రామమోహనరావు, పి. యస్, వద్దెపల్లి — 10

,, యస్. వెంకటేశ్వర్లు, పి. యస్, లక్ష్మీపూర్ — 5

,, కె.వి. ప్రత్యగాత్మ, సి పి.యస్, సత్యనారాయణపూర్ — 10

,, మఖ్సూర్ ఆలీఖాన్, పి హెచ్. సి. వర్ని — 5

,, సి. హెచ్ భాస్కరరావు, ఆర్. వి. ఆర్. యస్. రుద్రూరు — 10

,, పి. ప్రభాకరరెడ్డి ,, ,, — 5

,, శివలింగం ,, ,, — 5

,, జి. దత్తాద్రి ద్వారా (రుద్రూరు ఫారం) — 10

శ్రీమతి జి శాంతమ్మ, జి. పి. యస్ రుద్రూర్ ద్వారా — 12

సి. పి. యస్, యస్. యన్. పూర్ టీచర్స్ — 14

శ్రీ యం. సర్వేశ్వరరావు, కమలా మెడికల్‌స్టోర్స్, వర్ని — 10

## పశ్చిమగోదావరి జిల్లా

(శ్రీ ఆర్. విశ్వనాథరాజు (యండగండి) గారిద్వారా (రు 829)

శ్రీ సాగిరాజు సీతారామరాజు, పి. యస్. యి. యస్. ఎండగండి — 58

,, దివాకర్ల కనకముత్యం ,, ,, — 58

చి॥ రుద్రరాజు దుర్గాజయప్రకాష్ ,, ,, — 58

(ప్రథమ జన్మదిన కానుక శ్రీ విశ్వనాథరాజుగారి మనుమడు)

శ్రీ బి సూర్యనారాయణ, పి. యస్ యి. యస్. ,, — 10

,, పెన్మెత్స వెంకటరాజు ,, ఉండి ఉనుదు రు — 25

శ్రీమతి మోరంపూడి విజయ ,, ,, — 15

శ్రీ దర్భా వెంకట సూర్యనారాయణ ,, ,, — 10

శ్రీ ఉప్పలపాటి ధర్మరాజు ,, ,, — 10

శ్రీమతి మానుకొండ మరియమ్మ ,, ,, — 10

శ్రీ కూనపరాజు శివరామరాజు ,, ,, — 10

శ్రీ వేగేశ్న సత్తిరాజు, పి. యస్. యి. యస్. ఉనుమద్రు — 10

,, కాలా బలరాముడు ,, — 10

,, ఇందుకూరి సూర్యనారాయణరాజు, అటెండర్ జూనియర్ కాలేజి, గణపవరం — 10

శ్రీమతి కె. శ్యామల, పి. యస్. యి. యస్; ఎండగండి — 10

శ్రీ చిట్టిబోయిన వెంకట్రామయ్య ,, గాంధీనగరం ఆఫ్ గరగపర్రు — 25

(కె. సుబ్రహ్మణ్యం (ఆకివీడు సెంటర్) గారి ద్వారా రు 680/- లు)

శ్రీ వై వెంకటేశ్వరరావు, మోడివాడ రు. — 5

శ్రీమతి కె. వజ్రమణి ,, — 5

శ్రీ వి వి రామారావు ,, — 5

శ్రీమతి జి. దేవకుమారి ,, — 5

,, యం. చిరంజీవి ,, — 5

,, యం. మాణిక్యం ,, — 5

,, యస్ స్వరాజ్యలక్ష్మి ,, — 10

,, యం. కమలమ్మ ,, — 5

శ్రీ కె సుబ్రహ్మణ్యం డి. పి. అగ్రహారం — 20

శ్రీమతి సి హెచ్. ఆగ్నెస్‌మేరి ,, — 5

,, యస్ సుబ్రహ్మణ్యం చౌల్టరీ — 10

శ్రీమతి బి. సుశీల ,, — 5

,, పుష్పరాజ్యం ,, — 5

,, పి. సుబ్బలక్ష్మి ,, — 5

శ్రీ టి. జాన్ కాళింగపాలెం — 5

శ్రీమతి వై. సుందరమ్మ , — 5

,, డి. సత్యవతి ఈస్టుపాలెం — 25

, యస్. యి. ఆహల్యమ్మ ,, — 10

,, బి. జూలియమ్మ ,, — 10

శ్రీ జె. వీరభద్రుడు ,, — 5

శ్రీ సి. హెచ్. వి. యస్. శర్మ ,, — 10

శ్రీ బి. బ్రహ్మేంద్రరావు అర్ధమూరు — 25

శ్రీ ఎ. కాంతయ్య ,, — 5

శ్రీమతి యమ్. ఎలిజబెత్, సి. బి. యం, కలిసిపూడి — 5

శ్రీమతి బి. ఎలిజబెత్ ,, ,, — 5

శ్రీ యం. కృష్ణంరాజు గొప్పుచెర్వు — 5

శ్రీ కె. వెంకటేశ్వరరావు కుప్పనపూడి — 10

,, వి. సత్యనారాయణమూర్తి ,, — 5

,, సి. హెచ్ రాజారావు ,, — 5

,, సి. హెచ్. ఎ. యల్. సత్యనారాయణ రాజులపేట — 5

,, కె. పల్లయ్యశర్మ, శివాలయం ఆఫ్ ఆకివీడు — 10

,, బి. రాధాకృష్ణమూర్తి ,, — 25

,, యం. వి. సుబ్రహ్మణ్యం ,, — 10

,, యస్. శామ్యూల్ ,, — 5

,, కె. శామ్యూల్ ,, — 5

| | | |
|---|---|---|
| శ్రీమతి కె. సంతోషమ్మ | ,, | 5 |
| ,, యం దూతమ్మ | ,, | 10 |
| శ్రీ బి. హెచ్. రామకృష్ణయ్య | చెరుకువాడ పెదపేట | 5 |
| ,, యం. జె. రామారావు, | కలిసిపూడి | 5 |
| ,, టి. జి. కృష్ణమూర్తి | ,, | 3 |
| ,, యం వి. శాస్త్రి | ఐ భీమవరం | 5 |
| ,, హెచ్. యన్. శాస్త్రి | ,, | 5 |
| ,, కె. యస్. భాస్కరరావు | ,, | 5 |
| శ్రీమతి యస్. స్వర్ణమంజరి | ,, | 5 |
| శ్రీ వి. ఆదిశేషు | ,, | 5 |
| శ్రీమతి యి. మేరిరత్నం | ,, | 3 |
| శ్రీ యం. యల్. యన్. శాస్త్రి | కమతావాని గూడెం | 5 |
| శ్రీ డి పుల్లంరాజు | ,, | 10 |
| ,, వి రంగాచార్యులు | నందమిల్లిపాడు | 5 |
| శ్రీమతి పి. ఎల్లమ్మ | సిద్ధాపురం | 5 |
| ,, బి. మరియమ్మ | ,, | 5 |
| శ్రీ పి. సుందర్రావు | ,, | 5 |
| శ్రీ వి. నాగేశ్వరరావు | కోళ్ళపర్రు | 5 |
| శ్రీమతి జి జి. యస్ లక్ష్మి | కమ్మవారిపాలెం | 5 |
| శ్రీ వి. వెంకటేశ్వర్లు | పల్లిపాలెం (దుంపగడప) | 5 |
| శ్రీ బి. హెచ్. సీతారామయ్య | దుంపగడప | 5 |
| శ్రీ యం. శిఖామణి | ,, | 5 |
| శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం | ,, | 10 |
| శ్రీమతి వై కరుణమ్మ | ,, | 5 |
| శ్రీ యం. ఎ. జమా (ముస్లిం బాలురు, ఆకివీడు) | | 5 |
| శ్రీ యం. డి. మజీద్ | ,, | 5 |
| శ్రీమతి ఫతీమున్నీసాబేగం (ముస్లిం బాలికలు) | | 5 |
| శ్రీ కె. హేమరీమైసా | ,, | 5 |
| శ్రీ వి. యస్. ఆర్. కె. శాస్త్రి | మందపాడు | 5 |
| శ్రీ పి. బాలరాజు | ,, | 5 |
| శ్రీ యం. బలరామరాజు | చెరుకువాడ | 58 |
| శ్రీ కె. నారాయణరాజు | ,, | 58 |
| శ్రీ. కె. రామకృష్ణమూర్తి | ,, | 5 |
| శ్రీ సి. హెచ్. చిరంజీవిరావు | ,, | 5 |
| శ్రీ కె. శాంసన్ | ,, | 5 |
| శ్రీ కె సుబ్బారావు | ,, | 5 |
| శ్రీ బి వెంకటేశ్వరరావు | ,, | 20 |
| శ్రీమతి జి. సత్యవతి | ,, | 5 |
| ,, యస్. కృష్ణకుమారి | ,, | 5 |
| శ్రీ యం. నరసింహశాస్త్రి | చెరుకుమిల్లి | 10 |
| శ్రీ యం. రామకృష్ణ | ,, | 5 |
| శ్రీ పి ఆర్. బి యస్ శర్మ | ,, | 5 |
| శ్రీ ఆర్. కె సుందరరావు | ,, | 5 |
| ,, జి యల్ నరసింహారావు | ,, | 13 |
| శ్రీమతి ఆర్. సుబ్బలక్ష్మి, యు. పి. | ఆకివీడు | 5 |
| శ్రీ జె. వి. కె. జీవరత్నం | ,, | 5 |
| శ్రీమతి యన్.యి సావిత్రి | ,, | 5 |
| శ్రీ పి. ఆర్. ఎలిజబెత్ | ,, | 5 |
| శ్రీ యం. నారాయణమూర్తి | ఆర్కోడు మాలపల్లి | 5 |
| శ్రీ కె. సూర్యనారాయణరాజు (కోలమూరు) గారిద్వారా (రు45) | | |
| శ్రీ యస్. సోలమన్ | కోలమూరు | 6 |
| శ్రీ పి వి. రామకృష్ణంరాజు | ,, | 5 |
| శ్రీ కె.వి. రాఘవులు | ,, | 5 |
| శ్రీ డి. రంగరాజు | ,, | 5 |
| శ్రీ వి. సత్యనారాయణ | ,, | 5 |
| శ్రీమతి వై. మేరీమోసెస్ | ,, | 5 |
| కుమారి వి. వర్ధనం | ,, | 5 |
| శ్రీ టి.వి. సుబ్రహ్మణ్యం | పాములపర్రు | 10 |
| శ్రీ ఓలేటి సూర్యనారాయణ & సన్స్ | | 5-05 |

## వరంగల్ జిల్లా

| | | |
|---|---|---|
| శ్రీ యం. సుందరయ్య (పెంచికల్ పేట) గారి ద్వారా రు. | | 66 |
| జడ్. పి. సెకండరీ స్కూలు స్టేఫ్. పెంచికల్ పేట | | 80 |
| శ్రీ యం. యం. రెడ్డి | ,, | 5 |
| శ్రీ పి. వెంకటేశ్వరరావు | ,, | 5 |
| శ్రీ బి. రాఘవులు | ,, | 5 |
| శ్రీ కె. ఈశ్వరయ్య | ,, | 5 |
| శ్రీ తిరుపతిరెడ్డి | ,, | 5 |

## కృష్ణా జిల్లా

(శ్రీ యన్. రామకోటేశ్వరరావు (ఈడుపుగల్లు) గారి ద్వారా రు. 65/-)

| | | |
|---|---|---|
| శ్రీ జి. ప్రసాద్. జడ్. పి. హెచ్. యస్. | ఈడుపుగల్లు | 20 |
| శ్రీ వై. ధర్మారావు | ,, | 25 |
| శ్రీ పి. ఆంజనేయశాస్త్రి | ,, | 11 |
| శ్రీ యం. వి. సుబ్బారావు | ,, | 11 |

## నల్గొండ జిల్లా

(శ్రీ బి. రోశయ్య (హుజూర్ నగర్ సమితి) గారి ద్వారా రు 129/-)

| | | |
|---|---|---|
| శ్రీ జి. కాంతయ్య. | అకుపాముల | 11 |
| శ్రీ బి. రాజేశ్వరరావు | | 16 |
| శ్రీ జె. రాంరెడ్డి | | 25 |
| శ్రీ బి. నాగేశ్వరరావు | కొండాపురం | 11 |
| శ్రీ పి. గురునాథం | ఆకుపాముల | 11 |
| శ్రీ ఆర్. రాములు | ముకుందాపురం | 11 |
| శ్రీ ఎ. రామయ్య | నరసింహాపురం | 11 |
| శ్రీ జె. రామకృష్ణయ్య | ఆకుపాముల | 11 |
| శ్రీ యస్. కృష్ణమాచారి | కోదాడు | 11 |
| శ్రీ పెనుగొండ సత్యనారాయణ | ,, | 11 |

## తూ. గో. జిల్లా

| | |
|---|---|
| శ్రీ కె. వి. వి. యస్. యన్. ప్రసాద్ చౌదరి కొడవటివారి లంక, అమలాపురం | 400 |
| | 28,870-25 |

# విజయవాడ, హిందూ హైస్కూళ్ళ ఉపాధ్యాయుల ఘనవిజయం

## విచ్ఛిన్నకుల కుతంత్రాలకు చెంపపెట్టు

విజయవాడ పట్టణ యు. టి. ఎఫ్ శాఖ ఆధ్వర్యాన యస్. కె. పి. వి. వి హిందూ హైస్కూళ్ళ టీచర్ల కోర్కెల సాధనకై కమిటీ అధ్యక్షుడు బయ్యన భీమయ్యఇంటి ఎదుట టీచర్ల ఆమరణ నిరాహార దీక్ష తీవ్ర స్థాయికి చేరి, జిల్లా కలెక్టర్‌గారి జోక్యంతో ఒడంబడిక కుదిరి ఆరురోజుల దీక్ష తర్వాత ఫిబ్రవరి 7 రాత్రి విరమింప బడింది.

1974లో హిందూ హైస్కూళ్ళ టీచర్లు పోరాడి సాధించుకొన్న మేనేజిమెంటు హామీలు, పెద్దమనుషుల ఒప్పందం అమలు పరచాలని ప్రధానంగా యీ పోరాటం సాగింది.

మేనేజిమెంటుకు 15 రోజుల వ్యవధితో నోటీసు యిచ్చి, ఎట్టి జవాబు రాకపోగా గత్యంతరం లేని స్థితిలో దశలవారీ ఆందోళనా కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9న ధర్నా, 10, 11 తేదీలలో రిలే నిరాహారదీక్షలు. 12 నుండి ఆమరణ నిరాహారదీక్ష కొనసాగింది. దాన్ని బలపరుస్తూ రాష్ట్రంలోని యు టి.యఫ్ శాఖలు నిరసన లేఖలు టెలిగ్రాంల వర్షంకురిపించాయి. హిందూ హైస్కూళ్ళ విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోర్కెల్ని బలపరుస్తూ ప్రదర్శనలు చేశారు. పట్టణంలోని వందలాది ఉపాధ్యాయులు. ప్రజాసంఘాలనాయకులు పోరాట శిబిరాన్ని దర్శించితమ సంఘీభావాన్ని తెల్పారు శాసన మండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు శ్రీ యం జె. మాణిక్యాలావు. శ్రీ కె కోటేశ్వరరావు గార్లు శిబిరానికి వచ్చి లేఖలు వ్రాసి సహకరించారు

ఫలితంగా ఉపాధ్యాయుల న్యాయమైన 12 కోర్కెలు, జిల్లా కలెక్టర్‌గారి ఆదేశంతో జిల్లా మేజిస్ట్రేట్ హోదాలోవచ్చినతహసీల్దార్ గారి యెదుట డి యి. ఒ గారి యెదుట యు. టి .ఎఫ్ ప్రతినిధులు చర్చించి వడంబడికకు వచ్చారు. పై అధికారులు 17 రాత్రి దీక్షితుల శిబిరానికివచ్చి నిమ్మరసం ఇవ్వటంతో జై జై ధ్వానాల మధ్య దీక్షా విరమణ జరిగింది

ఉపాధ్యాయులు ఒకప్రక్క జీవన్మరణ పోరాటం సాగిస్తున్న తీవ్ర స్థితిలో ఉక్రోషంకొద్దీ పట్టణ జాతీయోపాధ్యాయ పరిషత్‌శాఖ ఎ పి టి యు, ఎ పి టి యఫ్ పట్టణ శాఖలు విచ్ఛిన్న పాత్ర వహించి కరపత్రాలద్వారా తమ నగ్నరూపం ప్రదర్శించి దుష్ప్రచారాలుచేసి మేనేజిమెంటుకు వత్తాసు ఇచ్చినా ఉపాధ్యాయుల సంఘటిత శక్తితో విద్యార్థినీ విద్యార్థుల అండతో ప్రజా సంఘాల వత్తిడితో పై విజయం సాధించుకోవటం జరిగింది

ఒడంబడిక కుదిరిన సమస్యలన్నిటినీ 15 రోజులలోగా పరిష్కరించగలమని అధికారులముందు మేనేజిమెంటు అంగీకరించింది. ఈ విధంగా చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిపినందుకు అధికారులు మేనేజిమెంటు అనుసరించిన సమరస వైఖరికి యు టి యఫ్ పట్టణశాఖ ధన్యవాదాలు తెల్పింది

చొరవతీసుకొని సమస్యాపరిష్కారానికి తోడ్పడిన జిల్లా కలెక్టరుగారిని కలిసి, పట్టణ రాష్ట్రశాఖ ప్రతినిధులు 18వ తేదీ ఉదయం అభినందనలు తెలియజేశారు.

తమ పోరాటానికి అండదండలు ఇచ్చి సర్వవిధాల తోడ్పడిన వివిధ యు. టి. యఫ్. శాఖలకు. హిందూ హైస్కూళ్ళ విద్యార్థినీ విద్యార్థులకూ. పట్టణ ఉపాధ్యాయవర్గానికి. ప్రజాసంఘాల నాయకులకు. ప్రాణత్యాగానికి సిద్ధపడిన సత్యాగ్రహులకు పట్టణ శాఖ అధ్యక్ష. కార్యదర్శులు శ్రీ యస్. వి. రామారావు. సి. హెచ్ పి. నరసింహారావుగార్లు ఒక ప్రకటనలో తమ కృతజ్ఞతలు తెలియజేశారు

**వరరామచంద్రపురం సమితి :** ఖమ్మంజిల్లా।

వరరామచంద్రపురం సమితి యు టి. యఫ్ శాఖ సమితి యస్. టి యు. సంయుక్తంగా 16 అపరిష్కృత సమస్యల పరిష్కారానికై ధర్నా నోటీసు ఇవ్వటం జరిగింది దానిపై 1-2-78న సమితి బి. డి. ఓ. ఉభయ సంఘ ప్రతినిధుల్ని ఆహ్వానించి చర్చలు జరిపి సమస్యల్ని యీ నెలలోనే పరిష్కరింప గలనని హామీ యిచ్చారు

**సిరిపూర్ సమితి :** ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సిరిపూర్ సమితి యు టి యఫ్. శాఖ శ్రీ యల్ చెన్న కేశవరావు గారి పర్యవేక్షణలో సిరిపూర్-కాగజ్‌నగర్‌లో సమావేశమై శ్రీ యం. మురళీధరరావుగారిని అధ్యక్షులుగా, శ్రీ డి. నారాయణ ప్రధాన కార్యదర్శిగా మొత్తం 10 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది.

**ఆకివీడు సమితి :** ప గో. జిల్లా ఆకివీడు సమితి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె సూర్యనారాయణరాజు బొండాడ సెంటర్ కార్యదర్శి శ్రీ కె రామకృష్ణంరాజుగార్లు 14-2-78న శ్రీ బి. డి. ఓ ను కలిసి ఉపాధ్యాయులకు చెందిన 7 సమస్యలతో మెమోరాండం ఇచ్చారు. వాటిని వెంటనే పరిష్కరింపగలనని బి. డి. ఓ గారు హామీ యిచ్చారు.

**అవనిగడ్డ సమితి :** కృష్ణా జిల్లా. అవనిగడ్డ సమితి శాఖ 12-2-78న శ్రీ వి. రాఘవరావుగారి ఆధ్యక్షతన సమావేశమై రాష్ట్రసంఘం పిలుపు మేరకు ధర్నా జయప్రదం చేయాలని

నిర్ణయాలు తీసుకోవటం జరిగింది. పత్రిక జీవిత చందాల స్కీము సమితిలో ప్రారంభింపబడింది.

**నవుడూరు సెంటర్ :** 17-12-77న శ్రీ వి గణపతిరావుగారి అధ్యక్షతన జరిగిన ప. గో. జిల్లా, విస్సాకోడేరు సమితి, నవుడూరు సెంటరుకు యు. టి యఫ్. అభ్యర్థి శ్రీ కె. మోజెస్ శక్రటరీగా ఎన్నుకోబడ్డారు. సెంటర్‌లో శక్రటరీగారి అధ్వర్యాన పత్రిక జీవితచందాలస్కీము ప్రారంభింపబడింది.

**కపిలేశ్వరపురం సమితి :** సమితి కార్యవర్గ సమావేశం 29-1-78న శ్రీ యల్. చిన్నబ్బాయి అధ్యక్షతన పామర్రులో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సూర్యనారాయణ కృషిని వేదికపై పలువురు చర్చల్లో పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ఆలమూరు, పల్లూరు, కపిలేశ్వరపురం సెంటర్ క్లాసులలో పాల్గొని సంఘకృషిని వివరించటమేగాక బి డి ఓ. గార్కి 18 సమస్యలపై మెమోరాండం ఇచ్చి చర్చించారు వారు పరిష్కరిస్తామని హామీ యిచ్చారు. ఆ విషయాలన్నీ తెల్పి ఆయా సెంటర్లలో ఉత్తేజం కల్గించటం జరిగింది.

**ప్రకాశంజిల్లా శాఖ :** జిల్లా కౌన్సిల్ సమావేశం శ్రీ టి. బాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతన జనవరి 15, 16 తేదీలలో ఒంగోలులో జరిగింది అన్ని సమితులనుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు కౌన్సిల్ ముగింపులో అన్ని సంఘాల నాయకత్వాన 'పే కమిషన్-సిఫారసులు' అనే అంశంపై గోష్ఠి జరిగింది. దానికి ఒంగోలు, ఎ. బి. యం జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. శాసనమండలి సభ్యులు శ్రీ యం. జె. మాణిక్యారావు ప్రధానోపన్యాసం చేశారు. పలువురు కార్యకర్తలు సవివరంగా పే స్కేల్సులోని లోపాలు, సూచనలు వివరించారు. జీవన వ్యయ సూచికననుసరించి కనీస వేతనాలు నిర్ణయించుట, పాయింట్ వారీ వెయిటేజి, పే స్కేల్సులోని లోపాలు తొలగించుట మున్నగు విషయాలపై యు. టి యఫ్. అభిప్రాయాన్ని అధ్యక్షులతోసహా అంతా అభినందించారు. యు. జి స్కేళ్ళ ప్రాతిపదికపై వేతన స్వరూపం ఉండాలని శ్రీ యం. జె. యం ఉద్ఘాటించారు. అందరు కలసి ఒకే నివేదిక యివ్వాలని తీర్మానింపబడింది.

**రాజోలు సమితి :** సమితి ఉపాధ్యాయ సంఘాల (యు. టి. యఫ్ ఎ పి. టి యఫ్.) ఐక్య కార్యాచరణ కమిటీ అధ్వర్యాన వివిధ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని సమితిలో జరిగిన బి యిడి.ల అవక తవక నియామకాలు సరిజేయాలని దశలవారీ ఆందోళనా కార్యక్రమం చేపట్టటం జరిగింది, మొదటిదశ కార్యక్రమంగా 21-12-77న సమితి ఆఫీసు ముందు ధర్నా సాగింపబడి. జనవరి 9, 10, 11 రిలే నిరాహారదీక్షలు, ఆ తర్వాత ఆమరణ నిరాహారదీక్ష సాగించాలని నిర్ణయింపబడింది.

ఉపాధ్యాయుల ఆందోళనను గుర్తించి ?-1-78 న సమితి స్పెషల్ ఆఫీసర్ కార్యాచరణకమిటీతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించటం జరిగింది. కాని బి. యిడి. నియామకాలలోని



లోపాలు ఇంకా సవరింపవలసి ఉంది. మేనేజిమెంటుకు మరో అవకాశం ఇవ్వాలనే తలంపుతో ఆందోళనా కార్యక్రమం 31-1-78కి వాయిదా వేయటం జరిగింది సంఘటిత సమైక్య శక్తితో ఉపాధ్యాయులు తమ హక్కుల్ని సాధించటానికి పూనుకొన్న సందర్భంలో సమితిలోని ఓ దళారీ సంఘం దానికి వెన్నుపోటు పొడుస్తూ మేనేజిమెంటుకు తాబేదార్లుగా కరపత్రాలువేసి విద్రోహపాత్ర వహించటాన్ని సమితిలోని ఉపాధ్యాయ వర్గం అసహ్యించుకోవటం గమనార్హమైన మరో ముఖ్యమైన విషయం.

**గన్నవరం హైస్కూలు ఉపాధ్యాయుల విద్యార్థుల ఆదర్శకృషి :** కృష్ణాజిల్లా గన్నవరం జడ్. పి. హైస్కూలు (బాలురు) ఉపాధ్యాయులు విద్యార్థులు రు1120/లు బాలికల హైస్కూలు ఉపాధ్యాయినులు విద్యార్థినులు 970/లు మొత్తం రు2090/-లు తుఫాన్ బాధితులకు విరాళంగా ఇచ్చారు. ఆ సొమ్ముతో వంటసామగ్రి, దుప్పట్లు కొని తుపాను బాధిత ఉపాధ్యాయులకు, ఇతరులకు పంచటం జరిగింది.

**అమలాపురం సమితి :** సమితిలోని గోపవరం శివారు సరిపల్లి హరిజన పేటలో నూతనంగా సింగిల్ టీచర్ స్కూలు 26-12-77న ప్రారంభింపబడింది. బాలబాలికలకు పలకలు, పెన్సిళ్ళు, పుస్తకాలు గ్రామసర్పంచ్ గారిచే పంపకం చేయబడ్డాయి గ్రామ పెద్దలు పలువురు స్కూలు అభివృద్ధికి తమ తోడ్పాటు తెలిపారు.

**సన్మానం :** తాళ్ళరేవు పంచాయితీ సమితి బి. డి ఓ. గారి అధ్వర్యాన గొల్లపాలెం సెంటర్‌లో రిటైర్డ్ టీచర్ శ్రీ డి. గోవిందుగారిని ఘనంగా సన్మానించటం జరిగింది.

**శంఖవరం సమితి :** దీర్ఘ కాలిక అపరిష్కృత సమస్యా పరిష్కారం కోసం తూ॥ గో॥ జిల్లా శంఖవరం సమితి యు టి. యఫ్. శాఖచే 9-12-77న సమితి అధికారులకు ధర్నా నోటీసు ఈయబడింది. ఫలితంగా 9-1-78న సంఘ ప్రతినిధులతో స్పెషల్ ఆఫీసర్‌గారు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి నోటీసులో పేర్కొన్న దాదాపు 11 సమస్యలపై అనుకూల నిర్ణయాలు చేశారు. ఆ చర్చల్లో జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ పి బి. ముత్తారావు, శ్రీయుతులు బి యల్. రావు, యస్. యస్ రామకుమార్, కె జోగిరాజు, యం. పకీరు, నూకరాజు, ఎ వి. సుబ్బారావుగార్లు పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ జోగిరాజుగారు సమస్యా పరిష్కారానికి విశేషంగా తోడ్పడ్డారు. ఈ

విధంగా ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమయింది.

**గ్రంథాలయ వారోత్సవం:** తూ॥ గో॥ జిల్లా, కొత్తపేట ఉప గ్రంథాలయంలో నవంబరు 14 నుండి 20 వ తేదీ వరకూ 10 వ జాతీయ గ్రంథాలయోత్సవాలు దిగ్విజయంగా జరుపబడ్డాయి ఆ సందర్భంలో విద్యార్థులకు చిత్రలేఖనలు, వ్యాస వక్తృత్వ పోటీలు నిర్వహించబడి బహుమతులీయబడ్డాయి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. 20వ తేదీ జరిగిన ముగింపు సభలో పలువురు వక్తలు గ్రంథాలయోద్యమాన్ని గురించి గ్రామ గ్రామాన గ్రంథాలయాలు స్థాపించాల్సిన అవసరాన్ని గురించి ప్రబోధించారు. ఆ ఉత్సవానికి సహకరించిన వారందరికీ లైబ్రేరియన్ శ్రీ ఎ. యస్. రాజు కృతజ్ఞతాభి వందనాల నందజేశారు.

**పెనుమంత్ర సమితి:** ప. గో. జిల్లా పెనుమంత్ర సమితి యు. టి. యఫ్ శాఖ కార్యవర్గ సమావేశం శ్రీ వి. నారాయణ స్వామి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు సమర్పించిన కృషి నివేదిక, ఆర్థిక నివేదిక చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి సమావేశానికి హాజరై రాష్ట్ర, జిల్లా ఉద్యమ రిపోర్టు లిచ్చారు. పిదప వివిధ క్యాంపెయిన్లను దిగ్విజయం చేయటానికి కార్యకర్తలు నిర్ణయాలు తీసుకొన్నారు.

**విశాఖజిల్లా శాఖ:** 29-1-78న శ్రీ పి సాంబమూర్తిగారి అధ్యక్షతన జిల్లాశాఖ విస్తృత కార్యవర్గ సమావేశం అనకాపల్లిలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. బాబూరావు జిలా ఉద్యమాన్ని సమీక్షించిన పిదప శ్రీయుతులు ఎ. అప్పారావు (పట్టణశాఖ) జి. యం. రామకృష్ణారావు (పెందుర్తి సమితి) కె. వి. సుబ్బారావు (నక్కపల్లి సమితి) బి. సత్యనారాయణ (గంట్యాడ సమితి) యమ్. కృష్ణారావు (శృంగవరపు కోట సమితి) గార్లు చర్చల్లో పాల్గొని తమతమ సమితుల్లో ఉద్యమాభివృద్ధిని సమస్యా పరిష్కార కృషిని వివరించి జిల్లా ఉద్యమం ఇంకా పటిష్టం గావటానికి తగు సూచనలు చేసి తమ సహకారాన్ని వెల్లడిస్తూ సభ్యత్వ పత్రికా; భవననిధి క్యాంపెయిన్లను దిగ్విజయం చేయటానికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. శ్రీ కె. కృష్ణారావు (రిటైర్డ్ టీచర్) తమ ఉద్యమానుభవాల్ని వెల్లడించి కార్యకర్తల్ని ప్రోత్సహించారు పిదప ఆయా సమితి బాధ్యులు 18-1-78న కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా జరపటానికి తమ సన్నద్ధతను తెల్పారు. జిల్లాశాఖ అభివృద్ధికి రు 200 విరాళం యిచ్చిన సంఘ శ్రేయోభిలాషుల్ని ప్రస్తుతిస్తూ జిల్లాశాఖ తరపున ప్రధాన కార్యదర్శి అభినందనల్ని అందించారు.

**శృంగవరపుకోట సమితి:** విశాఖ జిల్లా శృంగవరపుకోట సమితి ఉపాధ్యాయులు 8-1-78న సమావేశమై సమితి యు.టి.యఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా శ్రీ యన్. బైరాగిరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ జి.పి. నారాయణమూర్తి ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. కృష్ణమూర్తి, కార్యదర్శిగా శ్రీ యన్. అబ్రహాం ఎన్నికయ్యారు. నలభై మంది సభ్యులుగా చేరి సమస్యా పరిష్కార కృషికి, సంఘ పటిష్టతకు నిర్ణయాలు తీసుకొన్నారు అప్పటికప్పుడు నలుగురు పత్రిక చందాలు చెల్లించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. బాబూరావు దానికి హాజరై సందేశమిచ్చారు.

**నల్గొండ జిల్లా శాఖ:** 1956-59 మధ్య కాలంలో నియమింపబడిన దాదాపు 20 సంవత్సరాలు పూర్తి చేసి సర్వీసు క్రమబద్ధం గాక జిల్లాలో గల దాదాపు 750 మంది ఉపాధ్యాయుల సమస్య పరిష్కారకృషికై అహర్నిశలు పాటు పడిన శ్రీ యం జె మాణిక్యాలరావు శ్రీ డి. శివరామరాజు శ్రీ యం. మాధవరావు (యమ్. యల్. సిలు) గార్లకు జిల్లాశాఖ కృతజ్ఞతలు తెల్పుతూ ఆ ఉత్తర్వులు వర్తించు ఉపాధ్యాయులందరూ సంబంధిత జిల్లా అధికారులకు వెంటనే తమ దరఖాస్తులు పంపవలసిందిగా యు.టి.యఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ కోరుతున్నారు.

**సంతాపం:** సూర్యాపేట, కృపానిలయం పాఠశాలలో పని చేస్తూ ఇటీవల క్షయవ్యాధికి గురయిన శ్రీ మహమ్మద్ జానిమియా మరణానికి సంతాపం ప్రకటిస్తు వారికుటుంబానికి జిల్లాశాఖ తమ సానుభూతిని తెలియ జేసింది. ఎయిడెడ్ పాఠశాలల్లో సకాలంలో వేతనాలు అందక, తగు వైద్య సౌకర్యంలేక ఇటు వంటి అభాగ్యులెందరో అకాలమరణానికిగురౌతున్నారనీవారందరికీ ఫేమిలీబెనిఫిట్ స్కీము అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

**జిల్లా నాయకుల పర్యటన:** డిశంబరు 15 నుండి 25 వరకు మిర్యాలగూడెం తాలూకాలో, జిల్లా కార్యకర్తలు శ్రీ పి. కృష్ణమూర్తి అధ్వర్యమున ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, వి. బంగారయ్య గారలు మిర్యాలగూడెం, పెద్ద దేవులపల్లి, ముప్పారం, కన్నెకల్లు తుమ్మడం, కేంద్ర పాఠశాలల సమావేశాలకు హాజరై ఉపాధ్యాయ ఉద్యమాలలో యు. టి. ఎఫ్. ఆశయాలను, చేపట్టిన కార్యక్రమాలను వివరించడం జరిగింది.

**యువజనుల ఆదర్శం:** నల్లగొండ జిల్లా మాధవరం కలాన్‌లో నిరుద్యోగ విద్యార్థులు రాత్రి యువజన పాఠశాల స్థానిక ఉపాధ్యాయుల సహకారంతో నెలకొల్పారు. అది 120 మంది విద్యార్థులతో మూడు తరగతులు నడుస్తున్నాయి; దీని సలహా సహకారాలు జిల్లా యు. టి. యఫ్. అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తిగారు చూస్తున్నారు.

**చీరాల పట్టణ శాఖ:** 1!- -78 న శ్రీ వి. పిచ్చయ్యగారి అధ్యక్షతన చీరాల పట్టణ ఉపాధ్యాయులు సమావేశమై యు. టి. యఫ్. పట్టణ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ యస్. కె. మస్తాన్ (పరుచూరు సమితి శాఖ ప్రధాన కార్యదర్శి) పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ జి. ఆనందరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. రామసుబ్బయ్య, శ్రీ వి. రామారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. రామకోటేశ్వరరావు, కార్యదర్శులుగా శ్రీ జి. మురళీమోహనరావు, శ్రీమతి వై. రామబాయి, మరి 7 గురు కార్యవర్గ సభ్యులు, ఇద్దరు జిల్లా కౌన్సిలర్లు ఎన్నుకోబడిరి.

**తుఫాన్ బాధిత ఉపాధ్యాయులకు సహాయ కృషి:** ప్రకాశం జిల్లా శాఖ చొరవతో ఉపాధ్యాయులనుండి రు. 970 సహాయ నిధి వసూలుచేసి. చీరాల పట్టణ యు. టి. యఫ్. శాఖద్వారా ఉలెన్

బ్లాంకెట్లనుకొని చీరాల పట్టణం, వేటపాలెం, పరుచూరు సమితులలోని తుఫాను బాధిత ఉపాధ్యాయులకు అందజేయటం జరిగింది.

ఆ సందర్భాన చీరాల మునిసిపల్ గరల్స్ హైస్కూలులో మునిసిపల్ ఇంజనీర్ శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింధి. జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ జి. బాల కృష్ణమూర్తి, శ్రీ డి. రామిరెడ్డిగార్లు సహాయమందించిన ఉపాధ్యాయ వర్గానికి కృతజ్ఞతాభి వందనాల నందిస్తూ జిల్లాశాఖ కృషి వివరించారు. పిదప శ్రీ బి. మస్తాన్‌రావు (హెడ్మాస్టర్, చీరాల, మునిసిపల్ హైస్కూలు) శ్రీ హెచ్. వి. నరసయ్యా (హెడ్మాస్టర్, పేరాల మునిసిపల్ హైస్కూలు) శ్రీ యమ్. యస్. ఆర్. ఆంజనేయులు (చీరాల, మునిసిపల్ కమిషనర్ & స్పెషలాఫీసర్) శ్రీ ఎ. ఆర్. పున్నారావు (జిల్లాశాఖ ఉపాధ్యక్షులు) శ్రీమతి వై. రామాబాయ్ సంఘం తరఫున జరిగిన సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ కార్యకర్తల్ని అభినందించారు. పట్టణ శాఖ అధ్యక్షుల వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

కావలి పట్టణ శాఖ; నెల్లూరు జిల్లా, కావలి పట్టణ శాఖ సర్వ సభ్య సమావేశం 1-2-78న కావలి, మునిసిపల్ యు. పి. స్కూలులో జరిగింది. ఆ సమావేశానికి శ్రీ యం. జె. మాణిక్యాలరావు, శ్రీ యం. మాధవరావు (యం. యల్. సి. లు) శ్రీ కె. తిరుపాలు (కార్యదర్శి రాష్ట్రశాఖ) గార్లు హాజరై సందేశాలిచ్చారు. పిదప పట్టణ శాఖ కార్యదర్శి శ్రీ సి. శ్రీనివాసులు నాయుడు సమస్యలపై నివేదిక ప్రవేశ పెట్టారు. తరువాత కావలి, తంబల్లగుంట, ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూలును ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఉపాధ్యాయుల వృత్తి భద్రతని సంక్షేమాన్ని కాపాడవలసిందిగా బాల బాలికల విద్యాభివృద్ధికి తోడ్పడ వలసిందిగాను ఏకగ్రీవంగ తీర్మానం ఆమోదింపబడింది. ఆ స్కూలులో జరుగుతున్న వివిధ అరాచక చర్యల్నికి తీర్మానాల రూపంలో ప్రభుత్వ దృష్టికితేవడం జరిగింది.

వర్ధన్నపేట సమితి : వరంగల్ జిల్లా వర్ధన్నపేట సమితి యు. టి. యఫ్. శాఖ తరఫున 9-1-78న బి. డి. ఓ. గారిని, స్పెషల్ ఆఫీసర్‌గారిని కలిసి వివిధ సమస్యలపై చర్చించటం జరిగింది. హెచ్. పి. సి. ఫిక్సేషన్ కొరకు సర్వీస్ రిజిష్టర్లను డి. యి. ఓ. కు పంపటానికి, జి. ఓ. ప్రకారం అర్హతగలవారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వటానికి, పే సెంటర్ల ఏర్పాటుకు హామీ నివ్వటం జరిగింది.

కొల్లాపురం సమితి : 30-1-78న అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. సంఘ పక్షాన అధ్యక్ష; ప్రధాన కార్యదర్శులు శ్రీ రంగయ్య; శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ మధుసూదన రావుగార్లు పాల్గొని వివిధ సమస్యలపై చర్చించారు. అధికారులు సావధానంగా విని తగు హామీలిచ్చారు.

సమితిలో సంఘ వ్యాప్తికి 27-1-78న పెదకార్పాముల హైస్కూలు; 28-1-78న యు. పి. యస్. సాతాపూర్; కల్వకోల్ జడ్. పి. హైస్కూలు 4-1-78న వేపనగండ్ల సెంటర్ క్లాసుల్ని దర్శించి; సభ్యత్వ పత్రికా క్యాంపెయిన్లను కొనసాగించటం జరిగింది. నాగిశెట్టి; శ్రీరామకృష్ణ; శ్రీ బి. సంకిరెడ్డిగార్లు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల సెకండరీ స్టాఫ్‌ను వెంటనే ప్రభుత్వ సర్వీసులోనికి విలీనంచేయాలి.

గుంటూరు జిల్లా ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెకండరీ స్టాఫ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం శ్రీ పి. సీతారామయ్యా అధ్యక్షతన 18-2-78న చేబ్రోలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ డి.బి. గాంధి జూనియర్ కాలేజీలలోని సెకండరీ స్టాఫ్‌ను ప్రభుత్వ సర్వీసు లోనికి విలీనం చేసుకోకుండా జరుగుతున్న తాత్సారాన్ని నిరసిస్తూ ఆ టీచర్లకు జరుగుతున్న అన్యాయాన్ని సభ్యుల దృష్టికి తెచ్చారు. గుంటూరు జిల్లా డి. యి. ఓ. పై అధికారులడిగిన టీచర్ల వివరాలు పంపకుండా నిర్లక్ష్యభావం చూపుతున్నారనీ, ఎన్ని విజ్ఞపులు చేసినా, నెలల పర్యంతం ఉపేక్షిస్తున్నారనీ, దాని పరిష్కారానికి ఆందోళనా కార్యక్రమంతప్ప మార్గాంతరంలేదని సభ్యులు తమ అభిప్రాయాన్ని తెల్పగా ఆ విధమైన తీర్మానం కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

## సంవత్సరంనుండి జీతాలులేని గుంటూరు శారదానికేతన్ ఇండస్ట్రియల్ స్కూలు టీచర్లు.

